ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
ఆదివారం 18-1-2026 | పేజీలు: 16



# నేడు మంచిర్యాల జిల్లా మందమర్రిలో సిఐటీయు రాష్ట్ర 17వ మహాసభ

- కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణి కాలనీస్ భవిష్యత్తుపై ఆలోచనలు చేయాలి
- కొత్తగనులు వస్తేనే సింగరేణి కి మనుగడ
- సింగరేణి కార్మికుల సమస్యలపై గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు విఫలం
- బొగ్గు గనుల నెల పెన్షన్ 10 వేల నుంచి 15 వేలకు పెంచేలా పార్లమెంట్ లో చట్టం చేయాలి
- మంచిర్యాల " ప్రజా జ్యోతి" తో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు

10లో



# విధులలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని వహించకుండా ఉండాలి

- ప్రతి పోలీసు విధులలో క్రమ శి క్షణ, సమయపాలన తప్పని సరి
- ప్రతి ఒక్కరూ యూనిఫామ్ కు ఉన్న గౌరవాన్ని పెంచే విధంగా విధులను నిర్వర్తించాలి
- సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ, శారీరక దృఢ త్వాన్ని కలిగి ఉండాలి
- చట్టం అందరికీ ఒకేలా ఉంటుం ది, చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమే
- షూరిటీలు ఇచ్చే విషయంలో ఆచితూచి వ్యవహరించాలి
- శనివారం ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించిన పరేడ్
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

5లో



# మేడారం జాతరకు యువత పయనం

**ఆసిఫాబాద్, జనవరి 17 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండలం అర్లి గ్రామానికి చెందిన యువత మేడారం జాతరకు బయలుదేరారు. కోట్లాది మంది భక్తులు సమ్మక్క, సారలమ్మ దేవతలను దర్శించుకోవడానికి, మొక్కులు తీర్చుకోవడానికి, సంప్రదాయాలను పాటించడానికి, వన దేవతలను పూజించడానికి వివిధ ప్రాంతాలకు తరలి వెళ్తున్నారు. యువత స్వచ్ఛందంగా సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించడానికి, జాతర ఏర్పాట్లలో సహాయం చేయడానికి కూడా బయలుదేరుతున్నారు. మేడారం జాతరకు ముందుగానే భారీగా భక్తులు ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా సమ్మక్క, సారలమ్మకు మొక్కులు చెల్లించేందుకు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు వేలాదిగా వెళ్తున్నారు.

# ద్విచక్ర వాహనాల ఘరానా దొంగ అరెస్టు

- దాదాపు 4 లక్షల విలువచేసే, 12 ద్విచక్ర వాహనాలు స్వా ధీనం
- 13 మందిపై టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు
- 12 మంది అరెస్ట్, రిమాండ్
- ఒక దొంగ, 12 మంది దొంగ బం డ్లను కొన్న వ్యక్తులపై కేసు
- వాహన నంబర్లను, చేసేస్ నెం బర్లను మార్చి, నకిలీ నంబర్ల ను ఏర్పాటుచేసి వాహనాలు నడుపుతున్న నిందితులు
- ఆసుపత్రులే టార్గెట్ గా దొంగత నాలు చేస్తున్న ఘరానా దొంగ
- ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలలో ఇప్పటివరకు 11 దొంగతనం కే సులు నమోదు
- విలేకరుల సమావేశంలో వివ రాలను వెల్లడించిన జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్

# సత్తెనపల్లిలో వారసంత ప్రారంభించిన సర్పంచ్ విజయ్ ఆనంద్

**ఖానాపూర్ జనవరి 17 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ మండలంలోని సత్తెనపల్లి గ్రామంలో శనివారం వారసంతను స్థానిక సర్పంచ్ సీర్ల విజయ్ ఆనంద్ తోపాటు పలువురు పంచాయతీ పాలకవర్గం అధికారికంగా ప్రారంభించారు. పలు గ్రామాలకు మధ్యలో సౌకర్యవంతమైన ప్రాంతంగా ఉన్న సత్తెనపల్లిలో వారసంత ఏర్పాటు కావడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నావ్ ఇప్పటి దాకా కూరగాయలు, నిత్యావసర వస్తువుల కొనుగోళ్ల కోసం మండల కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండగా, సత్తెనపల్లిలోనే వారసంత ప్రారంభం కావడంతో సేవ్య నాయక్ తండా, తర్లపాడు, ఎల్లాపూర్, గోసంపల్లి తదితర గ్రామాల ప్రజలకు దూర ప్రయాణం తప్పనుంది. అందుబాటులోనే అన్ని రకాల కూరగాయలు, సరుకులు లభించనున్నాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ విజయ్ ఆనంద్, ఉప సర్పంచ్ చైతన్య లక్ష్మణ్, వార్డు సభ్యులు,



పోశెట్టి, వీరయ్య, నరేష్, ఇబ్రం నాయక్, రజిత రమేష్ శివకుమార్ రమేష్ రవీందర్ సునీత నరేష్ పాలకవర్గాన్ని గ్రామ ప్రజలు అభినందించారు. గ్రామాభివృద్ధి దిశగా తీసుకున్న ఈ నిర్ణయం ప్రశంసనీయమని పేర్కొన్నారు. వారసంత తో గ్రామ ఆర్థికాభివృద్ధికి లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.




# తహసిల్దార్ కి వినతి

**సారంగాపూర్, జనవరి 17,ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలోని తమ స్థలంలో నిర్మిస్తున్న శివాజీ విగ్రహ పనులను నిలిపివేయాలని కోరుతూ మనోహర్, సుధాకర్ శనివారం తాసిల్దార్ సంధ్యారాణి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని సర్వే నంబర్ 1038 లో ఒక ఎకరం 19 గుంటలు ఉంది. ఈ స్థలాన్ని కొందరు ఆక్రమించుకునే ప్రయత్నం చేయగా కోర్టు స్టే విధించింది. ఇట్టి స్థలంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని అలాంటి స్థలంలో కొందరు ఎటువంటి అనుమతులు లేకుండా శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ స్థలంలో అక్రమంగా ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

# బిఎస్ఎఫ్ / ఇండియన్ నేవీలో సత్తాచాటిన రైతుబిడ్డలు

**సన్మానించిన సర్పంచ్ - ఉప సర్పంచ్**

**గ్రామానికి ఆదర్శంగా నిలిచినా ప్రశాంత్ శివ సాయి**

**నేరడిగొండ జనవరి 17 (ప్రజాజ్యోతి):** ది జిల్లా నేరడిగొండ మండలం లోని కుప్టి గ్రామానికి చెందిన బామని ప్రశాంత్ తల్లిదండ్రులు తల్లి లలిత, తండ్రి వెంకటరమణ,శ్రమ వృధా కాలేదు గురువారం రాత్రి విడుదల చేసిన సెంట్రల్ ఇండస్ట్రియల్ బిఎస్ఎఫ్ బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ జవాన్ గా ఉద్యోగం సాధించాడు./ అదే గ్రామానికి చెందిన ఆకుల శివ సాయి ఇండియన్ నేవి లో ఎస్ఎస్ఆర్ లో ఉద్యోగం సాధించాడు. తల్లి రమాదేవి, తండ్రి రాజేందర్ యువకుల వివరాలలోకి వెళితే ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం కుప్టి గ్రామానికి చెందిన ఆకుల శివ సాయి, బామని ప్రశాంత్ చిన్నప్పటినుండి ప్రాణ స్నేహితులు చదువులో రాణిస్తూ,మరోవైపు సమయం దొరికినప్పుడు ఏదో ఒక పని చేస్తూ తల్లి తండ్రికి సహాయంగా వ్యవసాయ పనులకు సహాయం చేస్తూ ఉండేవాళ్లు పట్టు పట్టి ఉద్యోగం సాధించారు. ఉద్యోగం సాధించిన యువకులను గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి - లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి,ఈరోజు కుమారి గ్రామపంచాయతీలో పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువాతో



సన్మానించారు. గ్రామానికి ఆదర్శంగా నిలిచిన యువకులను ఈ విషయం పట్ల( ప్రజాజ్యోతి) ప్రతినిధి: ప్రశాంత్ ని / శివ సాయి ని విచారించగా ఉద్యోగం రావడం చాలా ఆనందంగా ఉందని తల్లిదండ్రుల శ్రమ మరచిపోలేనిదని ఏది ఏమైనా పేదరికంలో పుట్టి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. యువకులు ఉద్యోగం సాధించడంపట్ల పలువురు యువకులకు గ్రామస్తులకు ఆదర్శంగా నిలిచారు. ఇందులో కుమారి గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి - లస్మన్న, ఉప -సర్పంచ్ ఆడెపు రవి, యూ. రామ్ లక్ష్మణ్ గౌడ్, డాక్టర్. రాజు యాదవ్, గ్రామపంచాయతీ సెక్రెటరీ దత్త హరి, ఈజీఎస్ రాజేశ్వర్, అగ్గు రంజిత్, బుస రిసీకేష్, కారోబార్ నందదెపు రాజు గ్రామ యువకులు ఉన్నారు.

# ఎమ్సిహెచ్‌కు శాంత ఫౌండేషన్ వైద్య పరికరాల విరాళం



**నిర్మల్ , జనవరి 17 ( ప్రజా జ్యోతి):** నిర్మల్ పట్టణంలోని మెడికల్ కాలేజ్ ఆసుపత్రి (ఎమ్సిహెచ్) సిర్గాపూర్‌కు చెందిన శాంత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కీలకమైన వైద్య పరికరాలను విరాళంగా అందజేశారు. ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు అధికారి మాధవి లత, విజయ్ కుమార్‌లు ఆసుపత్రికి రెండు ఫీటల్ డాప్లర్లు, ఒక మల్టీ పారామీటర్ మానిటర్‌ను అందజేయడం విశేషం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగిస్తామని తెలిపారు. ముఖ్యంగా తల్లీ-శిశు సంరక్షణలో ఈ పరికరాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ఆసుపత్రి వైద్యులు డా. గోపాల్ సింగ్ దాతలను అభినందిస్తూ శాంత ఫౌండేషన్ చేసిన సేవాభావం అభినందనీయమని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఆసుపత్రిలో వైద్య సేవల నాణ్యతను మరింత పెంచుతాయని తెలిపారు.

# ఖానాపూర్ మున్సిపల్ రిజర్వేషన్ల ఖరారు చైర్మన్ జనరల్

**ఖానాపూర్ జనవరి 17 (ప్రజా జ్యోతి) :** త్వరలో జరగనున్న పురపాలక సంఘ మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి ఈ మేరకు నిర్మల్ జిల్లా ఖానాపూర్ చైర్మన్ జనరల్ కాగా మున్సిపాలిటీకి చెందిన 12 వార్డుల రిజర్వేషన్లను శనివారం ప్రకటించారు ఇందులో 6వార్డులు 50% మహిళలకు కేటాయించగా వార్డుల వారిగా తీసుకున్నట్లయితే 1 వార్డు జనరల్ మహిళ కాగా 2 ఎస్సీ జనరల్ 3 జనరల్ మహిళ 4 జనరల్5 ఎస్సీ మహిళా 6,7, బీసీ జనరల్ కాగా 8,9 వార్డులు జనరల్ మహిళా కాగా 10 బీసీ మహిళ 11 జనరల్ 12 ఎస్టి జనరల్గా రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి అయితే ఆయా వార్డులో పోటీ చేసే అభ్యర్థుల్లో ఉత్కంఠ చలరేగుతుంది ప్రధాన కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పార్టీలకు చెందిన అభ్యర్థుల ఎంపికలో ఇటు మహిళలని అటు రిజర్వేషన్లు అనుకున్న



విధంగా వార్డులు లేకపోవడంతో వారిని ఎంపిక చేయడం పట్ల అయోమయంలో పడిపోయారు 12 వార్డుల్లో 11 వార్డుల రిజర్వేషన్లు మారిన 11వ వార్డు తిరిగి జనరల్ గా రావడం గమనార్హం. అదనంగా మున్సిపల్ చైర్మన్ జనరల్ కావడంతో పోటీ అత్యంత పటిష్టంగా పోటాపోటీగా పార్టీ అభ్యర్థుల్లో నువ్వా నేనా అన్న చందంగా ఎన్నికలు జరిగేటట్లు ఉన్నాయని పరిశీలకులు భావిస్తున్నారు గడచిన సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ సింబల్ లేని కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యక్తిగతం తో పాటు బందు కుల ప్రీతులుతో ఓట్లను ఆకట్టుకున్నారు అయితే అందుకు భిన్నంగా రిజర్వేషన్లతో పాటు పక్క పార్టీ గుర్తుతో పోటీ చేయడంతో ఇటు పార్టీ వర్గాల్లో అటు బందు, ప్రీతి కుల సంఘాల ప్రీతి ఈ ఎన్నికల్లో ఏవిధంగా పనిచేస్తుందో వేచి చూడాల్సిందే నని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు

# అభినందన పత్రాల పంపిణీ

**నేరడిగొండ జనవరి 17 ( ప్రజాజ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం లోని కుమారి గ్రామం లో సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి - లస్మన్న, ఉప సర్పంచ్ ఆడేపు రవి చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సిడిఎం వరుణ్ రెడ్డి అభినందన పత్రాలను విద్యుత్ శాఖ అధికారులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేరడిగొండ ఏ ఈ నాగేంద్రప్రసాద్ లైన్ ఇన్స్పెక్టర్ మురళి గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి,- లస్మన్న, ఉపసర్పంచ్ ఆడెపు రవి, కాంగ్రెస్,నాయకులు యు. నారాయణ గౌడ్,వందన తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి తాకడంతో చనాక, కొరాట ప్రాజెక్ట్ అపవి త్రం

**శుద్ధి చేసిన బిఆర్ఎస్ నాయ కులు**

**మాజీ మంత్రి జోగు రామన్న అరెస్ట్**

**టూ టౌన్ పోలీస్ స్టేషన్ తరలింపు**



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 17, (ప్రజా జ్యోతి) :** అదిలాబాద్ ప్రాంత రైతులకు వరప్రదాయిని అయిన కొరాట- చనాక బ్యారేజ్ ను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తాకడం వ ల్ల అది అపవిత్రమైందని దాని ని శుద్ధి చేయడం జరిగిందని బిఆర్ఎస్ నాయకులు పేర్కొ న్నారు. ఈ మేరకు చనాక- కొరాట ప్రాజెక్ట్ శుద్ధి పేరుతో చ లో చనాక- కొరాట కు పిలుపు నిచ్చారు. ఈ మేరకు పోలీసు లు మాజీ మంత్రి జోగు రామ న్న ను నాటకీయ పక్కీలో పో లీసులు ఇంటి వద్ద అరెస్టు చే శారు. మాజీ మంత్రి జోగు రా మన్న ను అరెస్టు చేసి ఇంట్లో నుంచి పోలీస్ స్టేషన్ లాక్కొని టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ని ర్బంధించారు. అప్పటికే పలు వురు బిఆర్ఎస్ పార్టీ నాయకు లు చనాక- కొరాట బ్యారేజీ వద్దకు చేరుకొని శుద్ధి కార్యక్ర మం చేపట్టారు. బ్యారేజ్ పను లు పూర్తికాకుండానే ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ముఖ్య మం త్రి రేవంత్ రెడ్డి హడావుడిగా ప్రారంభోత్సవం చేశారని, ఈ ప్రాజెక్టు అపవిత్రమైందని మా జీ మంత్రి జోగు రామన్న ఆరో పించారు. 90 శాతం పనులు కే సీఆర్ ప్రభుత్వ హాయం లోనే పూర్త య్యాయని అయితే ఒ క్క నయా పైసా కూడా ప్రాజెక్టు కోసం ఖర్చు చేయని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎలా ప్రా రంభోత్సవం చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆయన పర్యటన అడ్డు కుంటామని ముందుగానే హెచ్చరించారు. పోలీసులు హౌస్ రెస్టు చేయడం వల్ల ఆ యన అడ్డుకునే ప్రయత్నం వి ఫలమైంది. అయితే ము ఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎట్టకేలకు ఆ ప్రాజెక్టు కు ప్రారంభోత్సవం చేశారు. ముఖ్యమంత్రి తాకడం వల్ల అది అపవిత్రమైందని ఆ రోపిస్తూ బిఆర్ఎస్ పార్టీ నా యకులు ప్రాజెక్టు శుద్ధి కార్యక్ర మానికి పిలుపు నిచ్చారు. అ యితే ముందస్తుగా పోలీసులు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న ని ఇంట్లోనే అరె స్టు చేసి 2 టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు బి ఆ ర్ ఎస్ నాయకులు గుట్టు చ ప్పుడు కాకుండా ప్రాజెక్టుకు చేరుకొని అక్కడ శుద్ధి కార్యక్ర మాలు నిర్వహించారు. ప్రాజె క్టుకు ప్రత్యే క పూజలు చేసి పా లతో శుద్ధి చేసి గుమ్మడి కాయ లు పగలగొట్టి దిష్టి తీసివేశా రు.

# మాజీ మంత్రి జోగు రామన్న ఇంటి వద్ద మోహరించిన పోలీసులు

- **జోగు రామన్న ఇంట్లోకి చొరబ డి అక్రమంగా అరెస్టు చేసిన పో లీసులు**
- **పోలీసుల అక్రమ అరెస్టు పై మాజీ మంత్రి జోగు రామన్న తీవ్ర స్థాయి లోద్వాజం**
- **రేవంత్ రెడ్డి ని పాపాల భైరవు డుగా అభివర్ణించిన రామన్న**



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 17, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని శాంతినగర్ లో మాజీ మంత్రి జోగు రామన్న ఇంటి వద్ద భారీ పోలీసు బలగాలు మోహరిం చారు. రేవంత్ రెడ్డి జిల్లా పర్య టనను అడ్డుకుంటామని చేసి న హెచ్చరిక మేరకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్య టన నేపథ్యంలో జోగు రామ న్న ను శుక్రవారం పోలీసులు హౌస్ అరెస్ట్ చేసి నిర్బంధించా రు. అయినప్పటికీ అక్కడే నిర సన తెలిపిన జోగు రామన్న తి రిగి మరుసటి రోజు చనాక- కొరాట బ్యారేజీ నిసందర్శించి శుద్ధి చేస్తామని అది అపవిత్రం గా మారిందని ప్రకటించడంతో తిరిగి ఆయన అక్కడికి వెళ్ల కుండా శనివారం సైతం పోలీ సులు జోగు రామన్న ఇంటిని చుట్టుముట్టారు. జోగు రామ న్న బయటకు వెళ్లకుండా తెల్ల వారుజాము నుంచే భారీ పోలీ సు బలగాలని మోహరించారు. అయినప్పటికీ కార్యకర్తలు నా యకులు రామన్న ఇంటి కి భా రీగా చేరుకోవడంతో పోలీసు లు వెంటనే జోగు రామన్న ను అరెస్ట్ చేసి టూ టౌన్ పోలీస్ స్టే షన్ కు తరలించారు. కొందరు నాయకులు, కార్యకర్తలు, బ్యా రేజ్ కి వద్దకు చేరుకొని పాలతో శుద్ధిచేసి, గుమ్మడికాయ కొట్టి దిష్టి తీసివేసే కార్యక్రమం చేప ట్టారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ ఒక్క ఎకరాకు కూడా నీరు అందించ లేని రేవంత్ రెడ్డి ప్రారంభోత్స వం ఎందుకని మాజీ మంత్రి జోగు రామన్న ప్రశ్నించారు. పా పాల భైరవుడు తిరిగిన చోటే నీరు రైతులకు అందది అనడా నికి వీళ్లే నిదర్శనం అన్నారు. రేవంత్ రెడ్డి ప్రారంభోత్సవాన్ని బిఆర్ ఎస్ పార్టీ వ్యతిరేకిస్తూ శనివారం ప్రాజెక్టు వద్ద శుద్ధి కార్యక్రమానికి పిలుపునీచ్చిం ది.ఈ క్రమంలో పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం ప్రజాస్వామికమన్నారు. చనాక కొరటా వద్ద చేపట్టే శుద్ధి కార్య క్రమానికి బయలుదేరుతున్న మాజీ మంత్రి జోగు రామన్న ని శాంతినగర్ లోని తన నివాసం వద్ద ముందస్తులు అరెస్టు చే సేందుకు పోలీసులు భారీగా మోహరించి అరెస్టులు చేయ డం ప్రభుత్వ కుట్రగా జోగు రా మన్న పేర్కొన్నారు. ఏమ్మెల్యే పాయల్ శంకర్ ఛానక కోరాట ప్రాజెక్టు పై అసెంబ్లీ లో ప్రశ్నిం చారు. శాసన సభ్యుడుగా పా యల శంకర్ ఉండి రైతుల ప క్షాన సీఎం రేవంత్ రెడ్డి వైఖరిని వ్యతిరేకించారు. జిల్లాలో బి ఆ ర్ ఎస్ పార్టీకే పెరుగుతున్న ఆ ధరనను ఓర్వలేక ప్రభుత్వం తో కుమ్మక్కై పోలీసులతో అక్ర మ అరెస్టులకు పాల్పడుతు న్నారని పేర్కొన్నారు.

# రోడ్డు భద్రత పై విద్యార్థులకు అవగాహన సదస్సు

**రామకృష్ణాపూర్, జనవరి 17 (ప్రజా జ్యోతి):** రామకృష్ణాపూర్ పట్టణంలోని తవక్కల్ పాఠశాలలో నిర్వహించిన రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో పట్టణ ఎస్సై భూమేష్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు తప్పక పాటించాలని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకూడదు అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.





# ఆదివాసులకు వాసవి సేవా సంఘం దుప్పట్ల పంపిణీ

**ఖానాపూర్ జనవరి 17 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని మాస్కాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోగల గంగాపూర్ గ్రామంలోని ఆదివాసులకు వాసవి సేవ సంఘ్ ఆధ్వర్యంలో శనివారం బ్లాంకెట్స్ అందచేయడం జరిగింది, అమెరికాలో నివసిస్తూ మారుమూల ప్రాంతంలో నివసిస్తున్న గ్రామీనులకు చలి భారి నుండి కాపాడుకోవడానికి దుప్పట్లను పంపిణి చేసిన వాసవి సేవ సంఘ్ గ్రామ సర్పంచ్ దొనకని దయానంద్ లక్ష్మిలు అభినందించారు ఈకార్యక్రమంలో మస్కాపూర్ గ్రామ సర్పంచ్ ధోనికేనిలక్ష్మి దయానంద్,ఉపసర్పంచ్..,బి ధోనికేని వెంకటేష్ , ఖానాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, అబ్దుల్ మజిత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధోనికేని సాగర్ ఉప్పు భీమన్న , బసెట్టి నరసయ్య ఆడవాల శంకర్, నాయిని సతీష్, ఎడ్ల శ్రావణ్, లక్ష్మణ్ , సిహెచ్ రమేష్, గాంధారి సురేష్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారుపాల్గొన్నారు.

# గురు సాహెబ్, బాల సాహెబ్, జగన్నాథ్ బండార కార్యక్రమానికి హాజరయిన బోథ్ – ఎమ్మెల్యే



**నేరడిగొండ జనవరి 17 (ప్రజాజ్యోతి ):** నెరడిగొండ మండలంలోని కొరటికల్ బి గ్రామానికి బర్దావల్ బాల్ సింగ్ నివాసంలో నిర్వహించిన గురు సాహెబ్, బాల సాహెబ్, జగన్నాథ్ బండార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మథుర సమాజ్ సాంప్రదాయ పూజల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా గురు సాహెబ్ చెప్పిన బాటలో నడవాలని సూచించారు. భక్తి మార్గంలో నడవడం వల్ల మనశ్శాంతి చేకూరుతుందని తెలియజేశారు.

# సిఐఎస్ఎఫ్ ఉద్యోగం సాధించిన యువకుడిని సన్మానించిన ఎమ్మెల్యే

**నేరడిగొండ జనవరి 17( ప్రజాజ్యోతి):** నెరడిగొండ మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన చౌహాన్ బాలాజీ కుమారుడు చౌహాన్ వీరేందర్ జాతీయస్థాయి సిఐఎస్ఎఫ్ ఉద్యోగం సాధించినందుకు ఈరోజు నేరడిగొండ మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ యువకుడిని సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.గిరిజన యువకులు మంచి చదువుల్లో రాణించి జాతీయ స్థాయి ఉద్యోగాల్లో చేరడం గొప్ప విషయమని చౌహాన్ వీరేందర్ ఉద్యోగం సాధించి నియోజకవర్గ యువతకు ఆదర్శంగా నిలిచారన్నారు.



# నేటి నుండి నాగోబా జాతర ప్రారంభం

**ఏర్పాట్లు పూర్తి- సిద్ధమైన ఆల యం**

**నేడు అర్ధరాత్రి మహా పూజతో జాతరను ప్రారంభించనున్న జి ల్లా అధికారులు, మెస్రం వంశీ యులు**

**కేస్లాపూర్ నాగోబా జాతర ఏ ర్పాట్లపై మీడియాసమావేశం**

**మహా పూజలు నాగోబా ద ర్బార్ వివరాల వెల్లడి**



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 17, (ప్రజా జ్యోతి):** ఆదివాసి గిరిజనుల ఆరాధ్య దైవం అయిన ఇంద్రవెల్లి మండ లం కేస్లాపూర్ నాగోబా జాతర కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. నేడు (ఆదివారం) అమావాస్య సందర్భంగా అర్ధరాత్రి మహా పూజతో ఈ జాతరను ప్రారం భించనున్నారు. ఈ మేరకు కెస్లాపూర్ నాగోబా ఆలయాన్ని వివిధ రంగులతో తీర్చిదిద్దారు. జాతర ఏర్పాట్లకు ప్రభుత్వ యంత్రాగం ఏర్పాట్లు పూర్తి చే సింది. ఈ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటిడిఏ ప్రా జెక్టు అధికారి యువ రాజ్ మ ర్మాట్, జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్, ఖానాపూర్ ఎమ్మెల్యే వేడమ్మ బొజ్జు పటేల్ లు ఎప్ప టి కప్పుడు పర్యవేక్షించారు. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన కేస్లా పూర్ నాగోబా జాతర మహో త్సవాల నిర్వహణకు సంబం ధించి శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మం దిరంలో మేస్రం వంశీయులు మీడియా సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా నా గోబా ఆలయ పీఠాధిపతి మే స్రం వెంకట్రావు పటేల్ మాట్లా డుతూ, జాతరలో భాగంగా ని ర్వహించనున్న మహా పూజ లు, సాంప్రదాయ కార్యక్రమా లు, నాగోబా దర్బార్‌కు సం బంధించిన పూర్తి వివరాలను మీడియాకు వెల్లడించారు. జా తర ప్రారంభం సందర్భంగా సం ప్రదాయబద్ధంగా అభిషేకాలు, పవిత్ర గంగాజలంతో మహా పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గిరిజన సంప్రదా యాలకు ప్రతీకగా నిలిచే నా గోబా దర్బార్ కార్యక్రమం ద్వా రా గిరిజనుల సమస్యలను చ ర్చించి పరిష్కార దిశగా ప్రభు త్వానికి వినతులు సమర్పించ నున్నట్లు పేర్కొన్నారు. మేస్రం వంశీయుల ఆచార సంప్రదా యాల ప్రకారం జాతరను అ త్యంత వైభవంగా నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్త య్యాయని, భక్తులు అధిక సం ఖ్యలో తరలివచ్చే నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యాలు కలగ కుండా రవాణా, తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించా లని అధికారులను కోరినట్లు తెలిపారు. కేస్లాపూర్ నాగోబా జాతరను విజయవంతం చే యడంలో మీడియా ప్రతినిధు లు, భక్తులు, ప్రభుత్వ యం త్రాంగం సమన్వయంతో సహ కరించాలని మేస్రం వంశీయు లు ఈ సందర్భంగా విజ్ఞప్తి చే శారు. అనంతరం నాగోబా జా తర ఆహ్వాన పత్రికను ఆవి ష్కరించారు. ఈ మీడియా స మావేశంలో డిపిఆర్ఓ విష్ణు వర్ధన్, మేస్రం వంశీయులు చి న్ను పటేల్, కోసు, ఆనంద రా వు, దేవారావు, శేఖర్, తుకా రం, సంతోష్ (కే స్లాపూర్ స ర్పంచ్) తదితరులు పాల్గొన్నా రు.

# అక్రమ వసూళ్లకు పాల్పడిన విలేఖర్ అరెస్ట్



**బోథ్, జనవరి 17 (ప్రజా జ్యోతి):** బోథ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వ ఉద్యోగిని బెదిరించి అక్రమంగా డబ్బులు వసూలు చేసిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు బోథ్ సీఐ డి. గురుస్వామి ప్రభుత్వ ఉద్యోగిని బెదిరించిన కేసులో ముగ్గురు రిపోర్టర్లపై కేసు, ఒకరి అరెస్ట్ ఫిర్యాదుదారున్ని బెదిరించి 60 వేలు వసూలు చేసిన నిందితులు సీఐ వివరాల ప్రకారం, ఫిర్యాదుదారు కులకర్ణి శ్రావణ్ కుమార్ (51) , తండ్రి: వినోద్ రావు,( పశు వైద్యాధికారి) , నివాసం: టీచర్స్ కాలనీ, ఆదిలాబాద్. ఇతను 2023 సంవత్సరంలో సోనాలలో పశు వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న సమయంలో తన సహోద్యోగులతో కలిసి ఒక లక్ష రూపాయల చిట్టీ వేసుకున్నారు. చిట్టీ వచ్చిన రోజు పార్టీ చేసుకోవాలనే ఆచారం మేరకు, తేదీ: 15.07.2023 న ఫిర్యాదుదారికి చిట్టీ రావడంతో, అదే రోజు మధ్యాహ్నం సుమారు 2.30 గంటలకు తన సహోద్యోగులు దశగౌడ్ (రిటైర్డ్ జె.వి.ఓ.), ముత్యం రమణ (నివాసం: కౌట-బి) మరియు మహేందర్ జింగిజి లతో కలిసి పోచెర ఎక్స్ రోడ్ వద్ద ఉన్న బావార్చి దాబాలో పార్టీ చేసుకుంటున్న సమయంలో ఈ ఘటన జరిగింది.

**కేసు నమోదు చేయబడినవారి వివరాలు**

1. గడ్డం అజయ్ రెడ్డి, నివాసం: తేజాపూర్ -- మహా న్యూస్ రిపోర్టర్,(అరెస్ట్)
2. దినేష్, నివాసం: ధన్నూర్-బి -- అమ్మ న్యూస్ రిపోర్టర్ (పరారీ)
3. బీమా ప్రవీణ్, నివాసం: కనుగుట్ట గ్రామం -- రాజ్ న్యూస్ రిపోర్టర్ (పరారీ)

అనే ముగ్గురు అక్కడికి వచ్చి పార్టీకి సంబంధించిన ఫోటోలు, వీడియోలు తీసి, "మీరు ప్రభుత్వ ఉద్యోగులు, ఇవి మీడియా చానల్లలో మరియు పత్రికల్లో ప్రచురిస్తే మీ పరువు పోతుంది" అంటూ బెదిరించి భయభ్రాంతులకు గురి చేశారు. అనంతరం ముగ్గురికి రూ. 20,000/- చొప్పున మొత్తం రూ. 60,000/- ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమోషన్ అవకాశాలు ఉన్నాయని, వీడియోల వల్ల నష్టం జరుగుతుందేమోనన్న భయంతో ఫిర్యాదుదారు తన చిట్టీ డబ్బుల నుండి రూ. 60,000/-లను నిందితుడు గడ్డం అజయ్ రెడ్డికి ఇచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. డబ్బులు తీసుకున్న అనంతరం వీడియోలు డిలీట్ చేస్తామని చెప్పి, ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరించినట్లు తెలిపారు. ఈ ఘటన వల్ల ఫిర్యాదుదారు మానసిక వేదనకు గురై, అనంతరం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకున్న కారణంగా ఆలస్యంగా ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా ముగ్గురు నిందితులపై బెదిరింపులు, అక్రమ డబ్బుల వసూలు, మోసం వంటి సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు, ఒకరిని అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. నిందితులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు గానీ, సాధారణ ప్రజలు గానీ ఇలాంటి బెదిరింపులు, బ్లాక్ మెయిలింగ్ ఘటనలకు గురైతే భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని బోథ్ సీఐ డి. గురుస్వామి ఈ సందర్భంగా సూచించారు



# గృహజ్యోతి పథకం పత్రాల పంపిణీ

**బోథ్, జనవరి 17 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా గృహజ్యోతి పథక పత్రాలను విద్యుత్ శాఖ అధికారులు మండలంలోని కుచులాపూర్ దన్నూరు బి గ్రామాలలో అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పత్రాలను అందుకున్న లబ్ధిదారులు రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను అందించడం హర్షనీయమని పేర్కొన్నారు. అలాగే విద్యుత్ బిల్లులను ప్రభుత్వం చెల్లించడం ద్వారా తమకెంతో మేలు జరుగుతుందని తెలిపారు. కొంతవరకు ఆర్థికంగా తమపై భారాన్ని తగ్గించినట్లుగా ఉన్నదని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఈ, లక్ష్మణ్, లైన్ ఇన్స్పెక్టర్, పవర్ సావ్లా, అసిస్టెంట్ లైన్మెన్, ఏరెడ్ల కిరణ్, గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజ ల్ సింగ్ బదిలీ



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 17, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ అదనపు ఎస్పీగా పనిచేస్తున్న కాజల్ సింగ్ ఐపిఎస్ ఎట్టకేల కు బదిలీ అయ్యారు. శనివారం వెలవడిన 23 మంది ఐపీఎస్ అధికారుల బదిలీల లో జిల్లా కు చెందిన ఉట్నూరు అదనపు ఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ బదిలీ చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వు లు జారీ చేసింది. గత సంవ త్సరం జనవరి ఒకటవ తారీ ఖున ఆదిలాబాద్ జిల్లా ఉ ట్నూర్ ఏఎస్పి గా బాధ్యతల ను స్వీకరించిన కాజల్ సింగ్ ఐపీఎస్ సెప్టెంబర్ 19న అదన పు ఎస్పీగా పదోన్నతి పొంది శ నివారం జరిగిన సాధారణ బ దిలీలలో భాగంగా హైదరాబా ద్ సిటీ ట్రాఫిక్ డిసిపి 2 గా బది లీ అయ్యారు.

# మేడారం జాతరకు యువత పయనం

**ఆసిఫాబాద్, జనవరి 17 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండలం అర్లి గ్రామానికి చెందిన యువత మేడారం జాతరకు బయలుదేరారు. కోట్లాది మంది భక్తులు సమ్మక్క, సారలమ్మ దేవతలను దర్శించుకోవడానికి, మొక్కులు తీర్చుకోవడానికి, సంప్రదాయాలను పాటించడానికి, వన దేవతలను పూజించడానికి వివిధ ప్రాంతాలకు తరలి వెళ్తున్నారు. యువత స్వచ్ఛందంగా సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించడానికి, జాతర ఏర్పాట్లలో సహాయం చేయడానికి కూడా బయలుదేరుతున్నారు. మేడారం జాతరకు ముందుగానే భారీగా భక్తులు ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా సమ్మక్క, సారలమ్మకు మొక్కులు చెల్లించేందుకు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు వేలాదిగా వెళ్తున్నారు.



# విధులలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని వహించకుండా ఉండాలి



ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 17, (ప్రజా జ్యోతి): సిబ్బంది ప్రతి ఒక్కరూ ఆరో గ్యాన్ని కాపాడుకుంటూ ప్రతి రోజు వ్యాయామం నిర్వహిస్తూ శారీరక దృఢత్వాన్ని కలిగి ఉం డాలని జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపీఎస్ తెలియజేశా రు. శనివారం ఏఆర్ హెడ్ క్వా ర్టర్స్ లో నిర్వహించిన పరేడ్ లో జిల్లా ఎస్పీ ఐపీఎస్ పాల్గొ ని సిబ్బందికి సూచనలు చేశా రు. మొదటగా సిబ్బంది గౌరవ వందనాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కి అందజేసి, పరేడ్ నిర్వహించి, కార్యక్రమాన్ని ప్రా రంభించారు. ముఖ్యంగా సిబ్బంది ప్రతిరోజు వ్యాయామం చేయాలని, ప్రతి వారం శనివా రం నిర్వహించే పరేడ్ లో పా ల్గొని పోలీసులు నిర్వహించే క వాతులో పాల్గొని పరిపూర్ణత చెందాలని సూచించారు. సి బ్బంది ప్రతి ఒక్కరికి క్రమశిక్ష ణ, సమయపాలన తప్పని సరిగా ఉండాలని, విధుల లో ఎలాంటి నిర్లక్ష్యాన్ని వహించ వద్దని సూచించారు. ముఖ్యం గా సిబ్బంది ఇతరులకు షూరి టీ (లోన్ నందు హామీ) ఇచ్చే సమయంలో సరైన వారికి ఇ వ్వాలని, లేని పక్షంలో ఇబ్బం దులను ఎదుర్కోవాల్సి వస్తుం దని తెలిపారు. చట్టం ప్రతి ఒ క్కరికి సమానమని, అందరికీ ఒకేలా వ్యవహరిస్తుందని, ఎ లాంటి చట్ట వ్యతిరేక కార్యక లాపాలు కానీ పాల్పొన్నట్లయితే వారికి మినహాయింపులు ఉం డవని హెచ్చరించారు. విధుల ను నిర్వర్తిస్తున్న క్రమంలో చెడు అలవాట్లకు దూరంగా ఉండా లని సూచించారు. శనివారం పరేడ్ లో జిల్లాలోని అన్ని పోలీ సు కార్యాలయాలలో, ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో పరేడ్ నిర్వ హించడం జరిగిందని తెలి పా రు. ఈ పరేడ్ లో పోలీసులకు సంబంధించినటువంటి లాఠీ డ్రిల్, ఆమ్స్ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్ లాంటివి సిబ్బందికి శిక్షణను అందజేస్తారు. 50 సంవత్సర ముల పైబడిన సిబ్బందికి ప్ర త్యేకంగా యోగ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సిఐలు కె నాగరాజు, ప్రే మ్ కుమార్, కె ఫణిదర్, ప్రణ య్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్ట ర్లు డి వెంకటి, టి మురళి, ఎన్ చంద్రశేఖర్, సబ్ ఇన్స్పెక్టర్లు, రి జర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

# ద్విచక్ర వాహనాల ఘరానా దొంగ అరెస్టు



ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 17, (ప్రజా జ్యోతి): ప్రధాన నిందితుడు ఏ--1: చౌహాన్ శ్రవణ్ కుమార్ ఏ రమేష్, తండ్రి: శివాజీ, వయ సు: 27 సంవత్సరాలు, నివా సం: నెరడిగొండ మండలం వాంకిడి గ్రామం, ప్రస్తుతం బోథ్ మండలం కోటా (బి) గ్రామం, ఆదిలాబాద్ జిల్లా. (దొంగ) సరైన పత్రాలు లేకుండా దొంగ బండ్లను కొన్న నిందితుల వివ రాలు ఏ--2: షేక్ సాయి భాష్, తండ్రి: షేక్ పాషా, వయసు: 21 సంవత్సరాలు, నివాసం: సోనాల గ్రామం, మండలం, ఆ దిలాబాద్ జిల్లా.ఏ--3: మట్టా చందర్ సింగ్, తండ్రి: ధర్యావ్ సింగ్, వయసు: 45 సంవత్స రాలు, నివాసం: సోనాల మం డలం గుట్టపక్క తాండా గ్రా మం, ఆదిలాబాద్ జిల్లా,ఏ--4: చౌహాన్ ప్రవీణ్, తండ్రి: కాశీ రాం, వయసు: 26 సంవత్సరా లు, నివాసం: సోనాల గ్రామం మండలం, ఆదిలాబాద్ జిల్లా. ఏ--5: పవార్ రవి, తండ్రి: రా జు, వయసు: 23 సంవత్స రా లు, నివాసం: బోథ్ గ్రామం మండలం, పోచమ్మగలి, ఆది లాబాద్ జిల్లా.ఏ--6: బోడస్ శ్రీనివాస్, తండ్రి: నర్సింలు, వ యసు: 21 సంవత్సరాలు, ని వాసం: నెరడిగొండ గ్రామం మ రియు మండలం, ఇందిరమ్మ కాలనీ, ఆదిలాబాద్ జిల్లా. ఏ--7: శివరాత్రి నరేష్, తండ్రి: నర్సింలు, వయసు: 27 సంవ త్సరాలు, నివాసం: నెరడిగొండ గ్రామం మరియు మండలం, భీమన్న కాలనీ, ఆదిలాబాద్ జిల్లా.ఏ--8: దేశ ముఖ్ బాబన్, తండ్రి: జైవంత్ రావు, వయ సు: 25 సంవత్సరాలు, నివా సం: సోనాల మండలం కోటా (కె) గ్రామం, ఆదిలాబాద్ జిల్లా. ఏ--9: చౌహాన్ దినేష్, తండ్రి: ప్రకాష్ సింగ్, వయసు: 24 సం వత్సరాలు, నివాసం: సోనాల మండలం గుట్టపాక తాండా గ్రా మం, ఆదిలాబాద్ జిల్లా. ఏ-- 10: చౌహాన్ మోహన్ సింగ్, తండ్రి: ప్రేమ్ సింగ్, వయసు: 42 సంవత్సరాలు, నివాసం: సోనాల మండలం గుర్రాల తాండా గ్రామం, ఆదిలాబాద్ జిల్లా.ఏ--11: కటక్వార్ రామ్, తండ్రి: నారాయణ్ సింగ్, వ యసు: 24 సంవత్సరాలు, ని వాసం: సోనాల మండలం గు ర్రాల తాండా గ్రామం, ఆదిలా బాద్ జిల్లా.(పరారీ)ఏ--12: షేక్ అఫాన్, తండ్రి: షేక్ తౌఫిక్, వయసు: 19 సంవత్సరాలు, నివాసం: బోథ్ గ్రామం మరి యు మండలం, ఇస్లాంపురా, ఆదిలాబాద్ జిల్లా. ఏ--13: బోడసు వేను, తండ్రి: శంకర్, వయసు: 23 సంవత్సరాలు, నివాసం: నెరడిగొండ గ్రామం మరియు మండలం, భీమన్న కాలనీ, ఆదిలాబాద్ జిల్లా. ఆసుపత్రిలో టార్గెట్ గా దొంగ తనాలు చేస్తున్న ఘరానా దొం గను ఆదిలాబాద్ టూ టౌన్ పో లీసులు అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపి ఎ స్ తెలిపారు. తక్కువ సమయంలో, ఎక్కువ డబ్బులు సం పాదించాలని జల్సాలకు అల వాటు పడి దొంగతనాలు చేస్తు న్న ఘరానా దొంగ చౌహాన్ శ్రావణ్ కుమార్ ఏరమేష్ ను అరెస్టు చేసి అతని వద్ద నుండి 12 ద్విచక్ర వాహనాలను తిరిగి స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇతను వద్దనుండి స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాల విలువ 3,86,000/- వేల వరకు ఉంటుందని తెలిపారు. ద్విచక్ర వాహనాలు ఆదిలాబాద్ పట్టణంలోని రిమ్స్ ఆసుపత్రి వద్ద, మరియు నిర్మల్ లోని ఆసుపత్రుల వద్ద దొంగలించి పలువురికి విక్రయించడం జరిగింది. దొంగ బండ్లను ఎలాంటి పత్రాలు లేకుండా కొనుగోలు చేసిన 12 మంది పై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వీరు ముఖ్యంగా వాహన నంబర్లను చెరిపివేసి నకిలీ నంబర్ ప్లేట్లను తప్పుడు నంబర్ ప్లేట్లను ఏర్పాటు చేసుకొని తప్పించుకుంటూ తిరుగుతున్నట్లు అదే విధంగా వాహనాలకు ఉన్నటువంటి చేసేస్ నెంబర్లను చెరిపేసి వాహనాలపై సంచరిస్తున్నట్లు తెలిపారు. దొంగ బండ్లను తెలిసిన కొనుగోలు చేసి వాటిని వినియోగిస్తున్న అందరిపై కేసు నమోదు చేసినట్లు 12 మందిలో 11 మందిని అరెస్టు చేసినట్లు, ఒకరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. వీరందరిని రిమాండ్ కై జిల్లా న్యాయస్థానానికి తరలించడం జరుగుతుందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజల ఆస్తికి నష్టం కలిగించేలా వ్యవహరించేలా ప్రవర్తించిన వారిని విడిచి పెట్టేది లేదని కఠినంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఈ వాహనాలను దొంగలను పట్టుకోవడంలో కృషి చేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ఎలాంటి పత్రాలు లేకుండా వాహనాలను కొనుగోలు చేయవద్దని జిల్లా ఎస్పీ సూచించారు.

# చెనాక కోరాట పంప్ హౌస్, బ్యారేజీ వద్ద ర్యాలీలకు, నిరస నలకు అనుమతులు లేవు

జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంది

శాంతి భద్రతలకు విఘాతం కలి గించేలా ప్రవర్తించిన వారిపై కఠి న చర్యలు

పోలీసు అనుమతులు లేనిదే ర్యాలీలు, నిరసనలు చేసిన వా రిపై చట్ట ప్రకారం చర్యలు

బైక్ ర్యాలీలు, నిరసనలుచేస్తూ నిబంధనలు ఉల్లంఘించరా దు

జైనథ్ సిఐ జి శ్రావణ్



జైనథ్, జనవరి 17, (ప్రజా జ్యోతి): జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉన్నందున, ముందస్తు పోలీసు అనుమతు లు లేనిదే ర్యాలీలు,నిరసనలు చేయరాదని, ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని జైనథ్ సిఐ జి శ్రావణ్ తెలిపారు. చెనాక కోరాట పం పు హౌస్ వద్ద కానీ బ్యారేజ్ వ ద్ద కానీ నిరసనలకు తెలియ జేయడానికి, బైక్ ర్యాలీలు ని ర్వహించడానికి ఎలాంటి అను మతులు లేవని, పోలీసు ముం దస్తు అనుమతులు లేకుండా వీటిని చేస్తూ ఉన్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడ తాయని తెలిపారు. శాంతి భ ద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించిన వారిపై కఠిన చర్య లు తప్పవని హెచ్చరించారు. యువత కేసుల బారిన పడిన ట్లయితే ఉద్యోగ అవకాశాలలో మరియు విదేశాలకు వెళ్లేలా పాస్ పోర్ట్ రాకుండా ఇబ్బందు లు ఎదుర్కొన వలసి వస్తుంద ని, యువత భవిష్యత్తును దృ ష్టిలో ఉంచుకొని అనుమతు లు లేని నిరసన కార్యక్రమాల కు పాల్గొనకుండా ఉండాలని సూచించారు. ప్రజల రక్షణ, భద్రత బాధ్యతలను పోలీసు వ్యవస్థ సక్రమంగా నిర్వహిస్తుం దని, వాటికి భంగం కలిగేలా ప్ర వర్తించవద్దని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం జిల్లా పోలీసు వ్యవస్థ ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణకై కృషి చే స్తుందని తెలిపారు.

# పోలీస్ క్యాలెండర్ ను ఆవిష్క రించిన జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్

ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 17, (ప్రజా జ్యోతి): జిల్లా పోలీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన పోలీస్ క్యాలెండర్ ను శనివా రం ఉదయం పోలీసు ముఖ్య కార్యాలయం లో అధికారుల సమక్షంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ చేతుల మీ దుగా విడుదల చేశారు. ప్రతి ఏటా జిల్లా పోలీసులకు క్యా లెండర్ అందించే సంప్రదాయం పోలీస్ శాఖలో కొనసాగుతుం ది. ముందుగా పోలీస్ క్యాలెం డర్ ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ అనంతరం పోలీసులను ఉద్దేశించి మాట్లాడుతూ నూతన ఉత్సాహంతో ప్రజలకు మ రింత చేరువై విధులు నిర్వ హించాల్సిన బాధ్యత ప్రతి ఒ క్కరిపై ఉందన్నారు. పోలీసు ద ర్యాప్తులో మరింత సాంకేతిక పరిజ్ఞానం జోడించి నిందితు లకు కఠిన శిక్షలు పడే విధంగా గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సరికొత్త నూతన వి ధానాలతో జిల్లా పోలీసు వ్యవ స్థ ప్రజలకు మరింత చేరువై సే వలు అందించాలని తెలిపారు. రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా ప్రమాదాల నివా రణకు ప్రతి ఒక్కరు కృషి చే యాలని, రాంగ్ రూటు ప్రయా ణం, ట్రాఫిక్ నియమ నిబంధ నలు పాటిస్తూ, హెల్మెట్ ధరి స్తూ, మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా, వాహన నియమా లను పాటించాలని సూచించా రు. ప్రజలకు నిస్వార్థమైన సేవ లను అందించడానికి ప్రతి ఒ క్కరూ కృషి చేయాలని సూ చించారు. సిబ్బంది ప్రతి ఒక్క రూ కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని, వి ధులలో నిర్లక్ష్యం వహించ వ ద్దని తెలిపారు. విధులు నిర్వ ర్తించే సమయంలో చెడు అల వాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలన ఏఎస్పీ పి మౌనిక ఐపిఎస్, స్పెషల్ బ్రాంచ్ డి ఎస్పి పోతారం శ్రీనివాస్, పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, సభ్యు లు గిన్నెల సత్యనారాయణ, చిందం దేవిదాస్, గెడం అన సూయ, ఇచ్చోడ ఎస్సై వి పు రుషోత్తం పాల్గొన్నారు.

# షటిల్ టౌర్నమెంట్ ను ప్రారం భించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**క్రీడలతో ఆరోగ్య సమస్యలు తలెత్తవు**

**షటిల్ ఆడి యువకులను ఉత్సాహపరిచి**

**చేడు వ్యసనాలకు యువకులు బానిసలు కావొద్దు**

**ఇండోర్ స్టేడియం నిర్మాణానికి రూ. 25 లక్షలు మంజూరు**



**ఇచ్చోడ, జనవరి 17, (ప్రజా జ్యోతి):** ఇచ్చొడ మండల కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో శనివారం ఉప సర్పంచ్ శిరీష్ రెడ్డి ప్రతీ ఏటా నిర్వహించే కీ.శే. లోక శ్రీనివాస్ రెడ్డి స్మారక షటిల్ టౌర్నమెంట్ ను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటిగా ప్రా రంభమైన ఇరు జట్లను ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ పరిచయం చేసుకుని పలకరించారు. అ నంతరం మాట్లాడుతూ యు వకులు చెడు వ్యసనాలకు బా నిసలు కావొద్దని, ఈ ఇండోర్ స్టేడియం నిర్మాణానికి రూ. 25 లక్షలు మంజూరు చేయించా మని అన్నారు. యువకులు క్రీ డల్లో చురుగ్గా పాల్గొనాలని, క్రీ డలతో మానసికోల్లాసంతో పా టు ఆరోగ్య సమస్యలు తలెత్త వని అన్నారు. యువకులకు క్రీ డల్లో ఎలాంటి సహాయం కావా లన్నా అన్నగా అందరూ తన వద్దకు రావొచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి, సర్పంచ్ జలై జా కు, ఉప సర్పంచ్ శిరీష్ రెడ్డి, శ్రీ కాంత్ రెడ్డి, సర్పంచులు అజీ జ్, రాథోడ్ రమేష్, సాబీర్, వా ర్డు మెంబర్లు సాబీర్, గణేష్, నాయకులు శివారెడ్డి, రమేష్ రాహుల్ ముండే, విజయ్, రషీ ద్, మహేష్, సచిన్, మల్లేష్, మండల నాయకులు, కార్యక ర్తలు, అభిమానులు, క్రీడాకారు లు పాల్గొన్నారు.

# చనాక- కోరట బ్యారేజ్‌కు ది వంగత మాజీ మంత్రి చిలుకూ రి రామచంద్ర రెడ్డి నామకరణం

**ప్రఖటించిన సీఎం రేవంత్ రెడ్డి**

**సిఎం నిర్ణయానికి ఆదిలాబాద్ ప్రజల తరఫున కృతజ్ఞతలు**

**రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం**



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 17, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా డిసిసి కా ర్యాలయంలో చనాక- కొరాట బ్యారేజ్‌కు దివంగత స్వర్గీయ మాజీ మంత్రి చిలుకూరి రామ చంద్ర పేరు రెడ్డి నామకరణం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ సంద ర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేక కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, నీటి పా రుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉమ్మడి ఆది లా బాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు,మంత్రి వివేక్ వెంకటస్వామి ల చిత్రప టాలకి సైతం పాలాభిషేకం చేసి ఆదిలాబాద్ జిల్లా ప్రజల పక్షా న, కాంగ్రెస్ పార్టీ కుటుంబం ప క్షాన హృదయపూర్వక కృతజ్ఞ తలు తెలియజేశారు.ఈ సం దర్భంగా డిసిసి అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ మాట్లా డుతూ, దివంగత మాజీ మం త్రి చిలుకూరి రామచంద్ర రెడ్డి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి కో సం అహర్నిశలు కృషి చేసిన మహానీయుడని కొనియాడా రు. ఆయన కృషి ఫలితంగానే ఈ రోజు చనాక-కొరట బ్యారే జ్, రిమ్స్ ఆస్పత్రి, సాత్నాల ప్రాజెక్ట్ వంటి కీలక అభివృద్ధి కార్యక్రమాలు జిల్లాకు అందు బాటులోకి వచ్చాయని అన్నా రు. పేదల సంక్షేమమే ధ్యేయం గా పనిచేసిన రామచంద్ర రెడ్డి పేదలకు సుమారు 20,000 ఇళ్లను మంజూరు చేసి, నిరు పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహానుభావుడని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వా న్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ప్రజా ఆ కాంక్షలకు అనుగుణంగా అభి వృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని, చరిత్రాత్మక నాయకుల సేవల ను గౌరవిస్తూ వారి పేర్లను ప్ర జా ఆస్తులకు నామకరణం చే యడం ద్వారా రాబోయే తరా లకు వారి సేవలను గుర్తు చేసే ప్రయత్నం జరుగుతుందని తెలి పారు.చనాక-కొరటా బ్యారేజ్ కు రామచంద్ర రెడ్డి పేరు పెట్ట డం ఆయనకు దక్కిన గౌరవ మని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ డిసిసి అధ్యక్షు లు సాజిద్ ఖాన్, డిసిసిబి మా జీ చైర్మన్ బొజ్జా రెడ్డి, బోథ్ ని యోజకవర్గ ఇంచార్జ్ ఆడే గ జేందర్, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సుజాత, ఆదిలాబా ద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ్ రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ ము డుపు దామోదర్ రెడ్డి, ఐఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు మునిగేలా నర్సింగ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ అంబకంటి అశోక్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కా ర్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొ ని కార్యక్రమాన్ని విజయవం తం చేశారు.

# ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును సన్మానించిన సెవెన్ హిల్స్ హై స్కూల్



**మంచిర్యాల, 17, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల నియోజకవర్గం మంచిర్యాల పట్టణంలోని సెవెన్ హిల్స్ హై స్కూల్ 50వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ముఖ్య అతిటిగా పాల్గొన్నారు .ఈసందర్భంగా ప్రేమ్ సాగర్ రావు యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ను సెవెన్ హిల్స్ హై స్కూల్ యాజమాన్యం శాలువాతో ఘనంగా సన్మానించారు..



# అసిఫాబాద్‌లో ఘన సత్కారం -- ఇరుకుల మంగ, మారుతి పటేల్‌ను శాలువాలతో సన్మానం

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 17 ప్రజా జ్యోతి:** అసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న ప్రముఖ కేసులాపూర్ హనుమాన్ ఆలయ కమిటీ ప్రతినిధులు, అసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల మంగ గారిని మరియు డైరెక్టర్ వైరాగడే మారుతి పటేల్ గార్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు వారు అందిస్తున్న విశేష సహకారానికి గుర్తింపుగా ఈ సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, కేసులాపూర్ హనుమాన్ ఆలయం భక్తుల విశ్వాస కేంద్రంగా విరాజిల్లుతోందని, ఆలయ పరిరక్షణతో పాటు అభివృద్ధి కార్యక్రమాల్లో ఇరుకుల మంగ, మారుతి పటేల్ అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆలయ పరిసరాల అభివృద్ధి, భక్తుల సౌకర్యాల మెరుగుదలలో వారి పాత్ర కీలకమని తెలిపారు. సత్కారానికి స్పందించిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల మంగ మరియు డైరెక్టర్ వైరాగడే మారుతి పటేల్ మాట్లాడుతూ, భక్తుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఆలయ అభివృద్ధికి తమవంతు సహకారం అందించడం గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఆలయ పరిరక్షణ, అభివృద్ధి పనులకు సంపూర్ణ సహకారం అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేసులాపూర్ హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పత్రికల ద్వారానే మంచి సమాచారం సమాజానికి చేరుతుంది

- **మంచిర్యాల ప్రభుత్వ ఐ.టి.ఐ కన్వీనర్ /ప్రిన్సిపాల్ (ఎఫ్.ఏ సి ) వై .రమేష్**
- **“ ప్రజాజ్యోతి ” పత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ**

**మంచిర్యాల, 17, జనవరి ( ప్రజా జ్యోతి ):** పత్రికల ద్వారానే మంచి సమాచారం సమాజానికి చేరుతుందని మంచిర్యాల ప్రభుత్వ ఐ.టి.ఐ కన్వీనర్ /ప్రిన్సిపాల్ (ఎఫ్.ఏ సి ) వై .రమేష్ తెలిపారు. “ ప్రజాజ్యోతి” వార్తాపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంచిర్యాల ప్రభుత్వ ఐ.టి.ఐ కార్యాలయం లో శనివారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పత్రిక ఆర్సి ఇంచార్జి రిపోర్టర్ రాళ్ల బండి రాజన్న తో పాటు ఐ.టి.ఐ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వై.రమేష్ మాట్లాడుతూ, “ ప్రతి అక్షరం – ప్రజల కోసం ” అంటూ “ ప్రజా జ్యోతి” పత్రిక సమాజానికి ఉపయోగపడుతూ ముందుకు వెళ్ళడంశుభ పరిణామమని, వాస్తవాలు ప్రజలకు అందుతాయని అన్నారు. సమాజం లో పత్రికలకు విశిష్ట స్థానం ఉన్నదని అన్నారు . పత్రికలో వచ్చే విజ్ఞానికి సంబంధించిన పలు విషయాలు విద్యార్థులకు ఉపయోగ పడతాయని అన్నారు. వార్తలను ప్రచురించే విషయంలోపత్రికలు నిష్పక్షపాతంగా ఉండాలని ప్రజలు కూడా ఆదరిస్తారని అన్నారు. ప్రజలను చైతన్యం చేయడంలో “ప్రజా జ్యోతి” పత్రిక ప్రముఖ పాత్ర ఈ పత్రిక ఇక ముందు కూడా ఉండాలని అన్నారు. ప్రజల పట్ల బాధ్యతగా ప్రచురించి సేవలందిస్తున్నదుకు ఆయన అభినందనలు తెలిపారు.



# ఉద్యోగులకు రావలసిన పి ఆర్ సి డిఏలు బకాయిలు తొందరగా ఇప్పియ్యాలి

- టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి
- టీఎన్జీవో మంచిర్యాల జిల్లా డైరీ , క్యాలెండర్ ల ఆవిష్కరణ



మంచిర్యాల, 17, జనవరి ( ప్రజా జ్యోతి ): ఉద్యోగులకు రావలసిన పిఆర్సి డిఏలు బకాయిలను తొందరగా ఇప్పియాలని అదేవిధంగా మంచిర్యాల జిల్లాలో మంచిర్యాల కార్పొరేషన్ ఆయన సందర్భంగా 17 శాతం హెచ్ఆర్ఏ ను ఇప్పించాలని టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి కోరారు .టీఎన్జీవో మంచిర్యాల జిల్లా డైరీ , క్యాలెండర్ ల ఆవిష్కరణ ను హైదరాబాద్ టీఎన్జీవో భవన్ లో శనివారం టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి, కార్యదర్శి భూముల రామ్మోహన్ల ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిలుగా టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ , ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం హుస్సేనీ (ముజీబ్) లు విశిష్ట అతిథులుగా టీఎన్జీవో కేంద్ర సంఘం కోశాధికారి ముత్యాల సత్యనారాయణ గౌడ్ అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య , అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు విచ్చేయగా ముఖ్య అతిథులుగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా డైరీ , క్యాలెండర్ ల ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, టీఎన్జీవో మంచిర్యాల జిల్లా డైరీ , క్యాలెండర్ ను టీఎన్జీవో కేంద్ర సంఘం హైదరాబాదులో ముఖ్య అతిధుల ద్వారా ఆవిష్కరణ చేయడం చాలా సంతోషమని అన్నారు . అదేవిధంగా మంచిర్యాల జిల్లాలో లక్షెట్టిపేట, బెల్లంపల్లి యూనిట్లకు స్థలము , భవన నిర్మాణం కొసం నిధులను ఇప్పించాలని కోరారు. తదుపరి టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, టీఎన్జీవో మంచిర్యాల జిల్లా క్యాలెండర్, డైరీ చాలా బ్రహ్మాండంగా తయారు చేశారని ఇందులో పొందుపరిచిన ప్రతి అంశము ఉద్యోగులకు విధి నిర్వహణలో చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు . అదేవిధంగా మంచిర్యాల జిల్లా కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ, మంచిర్యాల జిల్లాలోని అన్ని సమస్యలను పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని, దీనికిగాను జిల్లా తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కోశాధికారి సతీష్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాంకుమార్, తిరుపతి, అంజయ్య, కేజియా రాణి, సంయుక్త కార్యదర్శి సునీత, రవి కిరణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్ ప్రశాంత్, లక్షటిపేట యూనిట్ అధ్యక్షులు గొల్ల శ్రీనివాస్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కుమార్ మోసిన్, తదితరులు పాల్గొన్నారు.

# మనువాద శక్తుల నుండి దేశాన్ని రక్షించాలి

- మంచిర్యాలలో వేముల రోహిత్ 10వ వర్ధంతి సభ



మంచిర్యాల, 17, జనవరి ( ప్రజా జ్యోతి ): విద్యాసంస్థల్లో కుల వివక్షను నిర్మూలించడానికి వేముల రోహిత్ చట్టాన్ని తీసుకురావాలని వివిధ సామాజిక సంఘాల నాయకులు అన్నారు. మంచిర్యాల ఫూలే భవన్లో శనివారం జరిగిన వేముల రోహిత్ 10వ వర్ధంతి సభలో వారు పాల్గొని మాట్లడారు. ఉన్నత విద్యాలయాల్లో తిష్టవేసిన అమానుష కులవివక్ష కారణంగానే పదేళ్ల క్రితం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి వేముల రోహిత్ ఆత్మహత్యకు ఒడిగట్టాడని వారు ఆరోపించారు. రోహిత్ చావుకు కారకులయిన మనువాదులను శిక్షించాలంటూ దేశవ్యాప్తంగా ఉద్యమాలు చెలరేగినా, నేటికీ న్యాయం దక్కలేదన్నారు. దేశంలో రాజ్యమేలుతున్న మనువాద వ్యవస్థ కారణంగానే మెజార్టీ వర్గాలకు చెందిన బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు అనేక వివక్షలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. బ్రిటిష్ వాళ్లు మన దేశంపై రుద్దిన వలసవాద బానిసత్వం కంటే స్వార్థపరశక్తులు సృష్టించిన మనువాద బానిసత్వమే హేయమైనదని మహాత్మ ఫూలే తెలిపాడన్నారు. దళిత బిడ్డల మానవ హక్కులను హరించిన మనువాద భావాజాలమే, నేడు బీసీ వర్గాల రిజర్వేషన్లను సైతం అడ్డుకుంటున్నదని అన్నారు. మెజార్టీ వర్గాల ప్రజలు కులభేదాలను పక్కనపెట్టి, బహుజన ఐక్యతతో ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ మేధావుల ఫోరం జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ శ్రీరామోజు కొండయ్య, బహుజన ఐక్యవేదిక నాయకులు కామిల్ల జయరావు, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు సంకె రవి, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు దేవి పోచయ్య, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి దూర్కె మోహన్, దళిత ఐక్యవేదిక నాయకులు పలిగిరి కనకరాజు, సీనియర్ అడ్వకేట్ రెడ్డిమల్ల ప్రకాశం, సామాజిక ఉద్యమ కారులు మోతె రామదాసు, పురంశెట్టి శ్రీధర్, గౌరయ్య, తాడూరి పోచన్న, కైలాసం, వేముల వీరస్వామి, రవూఫ్ వివిధ దళిత బహుజన ప్రజాస్వామిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# వార్డు మెంబర్ల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మేకల అక్షయ్

జన్నారం,జనవరి17(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర వార్డు మెంబర్ల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మంచిర్యాల జిల్లా జన్నారం మండలం చింతగూడ గ్రామపంచాయతీ 2వ వార్డు సభ్యుడైన మేకల అక్షయ్ కుమార్ ని ఫోరమ్ వ్యవస్థాపకులు కొండ నవీన్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు జక్కని పరంధాములు నియమించారు. శనివారం రోజున వారిరువురు మేకల అక్షయ్ కుమార్ కు నియామకపత్రాన్ని అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఫోరమ్ బలోపేతానికి, వార్డు మెంబర్ల డిమాండ్ల సాధనకు మరియు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. తనపై నమ్మకంతో తనను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు ఫోరమ్ వ్యవస్థాపకుడికి, రాష్ట్ర అధ్యక్షుడికి ఈ సందర్భంగా అక్షయ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

# కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బతుకమ్మ చీరల పంపిణీ



మంచిర్యాల, 17, జనవరి ( ప్రజా జ్యోతి ): ఆడపడుచు అండా–దండా మన సాగరన్న అంటూ కీ.శే. కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో మంచిర్యాల నియోజకవర్గంలో శనివారం మంచిర్యాల ఎమ్మెల్యే సతీమణి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు, కోడలు శ్రీమతి శ కొక్కిరాల శైలేఖ్య ఆడపడుచులందరికీ పి.ఎస్ ఆర్ బతుకమ్మ చీరాలను పంపిణీ చేశారు .హాజీపూర్ మండలంలోని ర్యాలీ, చిన్న గోపాల్ పూర్, గడపూర్, నాగారం గ్రామాల్లో బతుకమ్మ చీరాలను పంపిణీ చేసిన అనంతరం ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామాల స్పరంచుల, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రిలో సీఐటీయూ రాష్ట్ర మహాసభలు.

మందమర్రి, జనవరి 17(ప్రజాజ్యోతి ): పట్టణంలో సీఐటీయూ రాష్ట్ర మహాసభలు శనివారం, నుంచి రెండు రోజుల పాటు జరగనున్నాయి. ఈ సందర్భంగా మందమర్రి ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు,గౌరవాధ్యక్షుడు వడ్లకొండ ఐలయ్యలు మాట్లాడారు.రాబోయే మూడేళ్ల కాలంలో సింగరేణి కార్మికుల సమస్యల పై అనుసరించాల్సిన విధివిధానాల పై మహాసభల్లో చర్చ జరుగుతుందని తెలిపారు. సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో గుర్తింపు సంఘాలు విఫలమయ్యాయని విమర్శించారు.రాష్ట్రప్రభుత్వం సింగరేణికి బకాయిలుగా కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉన్నప్పటికీ వాటి వసూళ్లలో యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు.కార్మికుల సొంతింటి కల, ఇన్కమ్ ట్యాక్స్ సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. సింగరేణి ఆదాయాన్ని ప్రభుత్వం ఇతర ఖర్చులకు వినియోగిస్తోందని ఆరోపించారు. కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాటం చేస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీఐటీయూ బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, జడల ప్రవీణ్, నామాన్ని సురేష్, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి జోరుక వెంకటేష్తో పాటు వివిధ గనుల పిట్ సెక్రటరీలు పాల్గొన్నారు.



# 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలను నిర్వహించాలి



మంచిర్యాల, 17, జనవరి ( ప్రజా జ్యోతి ): మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలను 42 శాతం బి.సి లకు రిజర్వేషన్లు అమలు చేస్తేనే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలను నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ కార్యవర్గం శనివారం డిమాండ్ చేశారు .నాయకులు మాట్లాడుతూ,ఎన్నికలకు ముందు 42 శాతం బిసి రిజర్వేషన్ కోసం ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపడంతో పాటు, రాష్ట్ర బందుకు కూడా పిలుపునిచ్చిందన్నారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల గందరగోళం నుంచి ప్రజలు పార్టీ కార్యకర్తల గందరగోళం లో ఉండగానే ఆదరబాదరగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించిందని తెలిపారు . రిజర్వేషన్ల అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని దోషిగా నిలబెడుతూ పలు పార్టీలు రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ ఉత్తర ప్రగల్ బాలు పలికి ఇప్పుడు దాటవేయడం ఏంటని బీసీ సంఘాలు ప్రశ్నిస్తున్నాయని, ఇంతే కాకుండా వార్డుల వారిగా రిజర్వేషన్లు ఖరారు చేయలేదు, మరొక ముఖ్యమైన విషయం ఓటర్ లిస్టులో ఎన్ని సవరణలు చేస్తున్నామని ఎలక్షన్ కమిషన్ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన చనిపోయిన వారి పేర్లు అడ్రస్ లేకుండా పోయిన వారు వారి పేర్లు ఇంకా ఓటర్ లిస్టులో దర్శనం ఇవ్వడం ఎలక్షన్ కమిషన్ చిత్తశుద్ధిలేని తనానికి నిదర్శనమన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే సమైక్యాంధ్ర రాష్ట్రంలో 33 శాతం రిజర్వేషన్లు ఖరారు చేసి అమలు చేసిందని తెలిపారు . ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయడం లేదని గగ్గోలు పెడుతున్న కొన్ని పార్టీలు వారి చేతిలో ఉన్న ఆమోదం తెలపాల్సిన అవసరాన్ని నర్మగర్భంగా ఉంచుతూ తమ బాధ్యత ఏమీ లేదు అన్నట్లుగా బిసి సోదర, సోదరీమణులను పక్కదారి పట్టించే బీసీల ఐక్యతను దెబ్బతీసే కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నాయని ఆరోపించారు .ఈ పార్టీల అవకాశవాదాన్ని బీసీ సమాజం అర్థం చేసుకొని 42 శాతం రిజర్వేషన్ అధికారికంగా అమలు చేస్తేనే మున్సిపాలిటీ కార్పొరేషన్ల ఎన్నికలు నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ కార్యవర్గం డిమాండ్ చేస్తున్నదన్నారు . 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసిన తరువాతనే ఎన్నికలకు పోవాలని అప్పటివరకు ఎటువంటి ఎన్నికలు నిర్వహించరాదని పార్టీ కార్య వర్గం డిమాండ్ చేస్తూ తీర్మానాన్ని ఆమోదించింది . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు టి మనీ రమ్ సింగ్, ఉపాధ్యక్షులు బొల్లు మల్లయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి ఓ జీవరత్నం, గద్దల నారాయణ, చింతల రమేష్, బ అధ్యక్షుడు రామ్ టెంకి హరిబాబు, గోమాస వెంకటేష్, గోమాత రాజ్యం, ఎస్.కె అజిగర్ పాషా, పుల్లూరి పోశం, ఆర్ గంగాధర్ గౌడ్, మాదాసి గోపాల్, మేకల రాజయ్య, బి సత్యనారాయణ, గైని తిరుపతి, రాము, ఎండి హసన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులతో రద్దీగా మారిన మంచిర్యాల ఆర్టీసీ బస్ స్టేషన్



దూర ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు వేసాము

ఆర్టీసీ డిపో మేనేజర్ టి .శ్రీనివాస్



మంచిర్యాల, 17, జనవరి ( ప్రజా జ్యోతి ): మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఉన్న మంచిర్యాల ఆర్టీసీ బస్టాండ్ శనివారం ఉదయం నుంచి ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. మంచిర్యాల నుంచి ఒకవైపు ఆసిఫాబాద్, అదిలాబాద్ , బెల్లంపల్లి ,మందమర్రి , లక్షెట్టిపేట, దండేపల్లి , తదితర ప్రాంతాలకు అదేవిధంగా హైదరాబాద్, సికింద్రాబాద్, కరీంనగర్ ,చెన్నూరు, గోదావరిఖని లకు వెళ్లే ప్రయాణికులతో బస్టాండు రద్దీగా మారింది. శుక్రవారం వరకు సంక్రాంతి పండుగ సెలవులు ఉండడంతో పండగకు వచ్చిన బంధువులు, అలాగే ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకునేవారు , హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాలోని కళాశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థిని, విద్యార్థులు శనివారం తిరుగు ప్రయాణం కావడంతో బస్టాండ్ ప్రయాణ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. అలాగే బస్టాండ్ లో బస్సుల రాకపోకలతో సందు లేకుండా రద్దీతో కూడా సందడిగా మారింది. అసిస్టెంట్ బస్ డిపో మేనేజర్ శ్రీలత స్వయంగా బస్ స్టేషన్ లో తిరుగుతూ , ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు చకాచకా బస్సుల్లో ఇతర ప్రాంతాలకు వెళ్లే లాగా మానిటరింగ్ చేస్తూ ఆర్టీసీ డ్రైవర్లకు సూచనలు ఇస్తూ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూశారు. హైదరాబాద్, సికింద్రాబాద్, కరీంనగర్ తదితర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థిని ,విద్యార్థులకు, ఉద్యోగస్తులకు, ప్రజలకు రిజర్వేషన్ సౌకర్యం ద్వారా దాదాపు 10 వరకు ప్రత్యేక ఎక్స్ప్రెస్ డీలక్స్, ఇతర ఎక్స్ప్రెస్ బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా బస్సుల వివరాలను అందిస్తూ ప్రయాణికులకు అన్ని రకాల సూచనలు చేస్తున్నామని తెలిపారు . అదేవిధంగా ప్రతిరోజు సమ్మక్క సారలమ్మ జాతరకు ఇక్కడి నుంచి ఉదయం 8 గంటలకు ప్రత్యేక బస్సును వయా బెల్లంపల్లి ద్వారా నడిపిస్తున్నామని సాధారణ ఎక్స్ప్రెస్ చార్జిల్లాలను వసూలు చేస్తున్నామని తెలిపారు. తిరిగి సమ్మక్క సారలమ్మ జాతర నుంచి మధ్యాహ్నము రెండు గంటలకు బయలుదేరి 6 గంటలకు మంచిర్యాల కు చేరుకుంటున్నట్లు తెలిపారు. మేడారం వెళ్లే భక్తులు, ప్రయాణికులు ఈ విషయాన్ని కూడా గమనించాలని కోరారు.



# గంగాపూర్ శ్రీ బాలాజీ స్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి

రెబ్బెన 17 ప్రజా జ్యోతి : ఎండోమెంట్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీ గర్రెపల్లి వేణుగోపాల్ గుప్తా ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానాధికారిగా బాధ్యతలు స్వీకరించడం చాలా సంతోషకరమని తెలియజేశారు ఈ నా యొక్క బాధ్యతను సక్రమంగా నిర్వహించి రానున్న ఈ నెల 31 ఫిబ్రవరి 1 2 తేదీలలో జరిగే జాతర ఉత్సవాలను విజయవంతంగా చేసి దేవాలయ అభివృద్ధికి అన్నివేళలా కృషి చేసి దేవాలయాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని తెలపడం జరిగినది . ఈ కార్యక్రమంలో బిజెపి యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగురవు సంజీవ్. లక్ష్మీపూర్ మాజీ సర్పంచ్ కోలే శ్యామ్ రావు. గంగాపూర్ ఆరవ వార్డు సభ్యులు లెండు గురె తిరుపతి. యువ నాయకులు వడ్డె అరుణ్ కుమార్. జుమ్మిడి ప్రేమ్ సాగర్. ఎగురవు రవీందర్. గు ర్లె వెంకటి. నానవేణి సునీల్. వశక సాయి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి ఎక్జిక్యూటివ్స్ క్రికెట్ టోర్నమెంట్ - క్రిసెట్ -- 2025 విజేతలకు అభినందనలు

మంచిర్యాల, 17, జనవరి ( ప్రజా జ్యోతి ): సింగరేణి ఎక్జిక్యూటివ్స్ క్రికెట్ టోర్నమెంట్ - క్రిసెట్ - 2025 ను కొత్తగూడెం లో ఈ నెల 09 నుంచి 11 వరకు నిర్వహించారు .ఈ టోర్నమెంట్ లో కొత్తగూడెం ఏరియా జట్టు విజేతలుగాగెలు పొందగా బెల్లంపెల్లి ఏరియా జట్టు రన్నర్స్ అప్‌గా నిలువడం జరిగింది. గతం లో జరిగిన 2023 అలాగే 2024 టోర్నమెంట్స్ లో బెల్లంపెల్లి ఏరియా జట్టు విజేతలుగా గెలుపొందారు . ప్రస్తుత నిర్వహించిన క్రిసెట్ - 2025 టోర్నమెంట్ లో బెల్లంపెల్లి ఏరియా జట్టు అధికారులు వివిధ టైటిల్స్ అబశ్రీశ్రీను గెలుచుకున్నారు . మ్యాన్ ఆఫ్ ద సిరీస్ గా కె అనంత్ రత్నాకర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, (ఎస్.టి.పి.పి), బెస్ట్ బౌలర్ గా డి విష్ణువర్ధన్ రెడ్డి, ఇ.ఇ. (ఇ , ఎం), (ఎస్.టి.పి.పి), బెస్ట్ బ్యాట్స్ మ్యాన్ గా కిరణ్, డిప్యూటీ మేనేజర్ ( శ్రీరాంపూర్ ఏరియా), బెస్ట్ వికెట్ కీపర్ గా దావూద్, సీనియర్ సర్వే ఆఫీసర్ ( శ్రీరాంపూర్ ఏరియా ) విజేతలుగా గెలుపొందారు ఈ సందర్భంగా శనివారము ఎస్టిపిపికి సంబంధించిన మ్యాన్ ఆఫ్ ద సిరీస్ , బెస్ట్ బౌలర్ టైటిల్స్ అబశ్రీశ్రీను గెలుచుకున్న కె అనంత్ రత్నాకర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, శ్రీ డి విష్ణువర్ధన్ రెడ్డి, ఇ.ఇ. (ఇ , ఎం) అధికారులకు ఈ డి, ఎస్ టి. పి. పి., చెన్నకేశవుల చిరంజీవి చేతులమీదుగా ప్రత్యేక అభినందన కార్యక్రమాన్ని నిర్వహించి ట్రోఫీలను అందజేసి అభినందించారు . అలాగే జట్టు తరుపున ఎస్ టి. పి. పి నుంచి పాల్గొన్న అధికారులకు రన్నర్ అప్ ట్రోఫీ తీసుకు వచ్చినందునకు వారికి కూడా అభినందనలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎస్టీపీపీ ఈడి సిహెచ్ చిరంజీవి , జిఎం ఎం నరసింహారావు , జీఎం(పిపిఎస్ (ఓ,ఎం) మదన్మోహన్ , ఎజిఎమ్ (ఎఫ్, ఎ) సి ఎచ్ మురళీధర్ , ఎస్ ఓ టు ఈ. డి కె వెంకటయ్య , సేఫ్టీ అధికారి పులి సురేష్ , ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్ ఎన్. మురళి , అకౌంట్స్ ఆఫీసర్ ఎం. డి. మొబిన్లు పాల్గొన్నారు.



# అయ్యా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారూ..! తమ సమస్యలను పరిష్కరించండి సారూ ..!!

### మంచిర్యాల డిపో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల ఆవేదన

**మంచిర్యాల, 17, జనవరి ( ప్రజా జ్యోతి ):** అయ్యా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారూ. తమ సమస్యలను పరిస్కరించండి సారూ.. అంటూ మంచిర్యాల డిపో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో ముందు దీనంగా వేడుకున్నారు . తమ సమస్యలను పరిష్కరించాని, తమకు రావాల్సిన బకాయిలను చెల్లించాలని మంచిర్యాల డిపో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో ముందు పెద్ద ఎత్తున నిరసన తెలిపి, బైఠాయించారు. ఈనెల 21న ఆర్టీసీ " విశ్రాంత ఉద్యోగుల చలో బస్సు భవను పేరిట బకాయిల కోసం బస్ భవన్ ముందు బైఠాయింపు లో ఈ డిపో విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమం కోసం ఈ డిపో విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగులు కూడా పాల్గొనాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగులు మాట్లాడుతూ , ముఖ్యమంత్రి గారు.. మా సమస్యలను పరిష్కరించాలని దీనంగా వేడుకున్నారు. ఆర్ పి ఎస్ -2017 వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని, గ్రాట్యుటీని అలాగే లీవ్ ఎన్కాష్మెంట్ డిఫరెన్స్ బకాయిలను వెంటనే చెల్లించాలని ముఖ్యమంత్రికి, సంబంధిత మంత్రకి విన్నవించుకున్నారు. అక్టోబర్ 2024 నుంచి డిసెంబర్ 2025 వరకు రావలసిన లీవ్ ఎన్కాష్మెంటు డబ్బులు వెంటనే చెల్లించాలని, ఆగస్టు 2025 నుంచి డిసెంబర్ 2025 వరకు రిటర్మెంట్ అయిన ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు గ్రాట్యూటీని వెంటనే చెల్లించాలని, ఈపీఎఫ్ఓ వాళ్లు తిరస్కరించిన అయ్యర్ పెన్షన్ దరఖాస్తులను పరిశీలించి అందరికీ హయ్యర్ పెన్షన్ ఇప్పించాలని, డీడీలు చెల్లించిన వారందరికీ వెంటనే మంజూరు చేయించాలని, అధిక పెన్షన్ పొందడానికి ఆర్పిఎస్ -2013 అలాగే ఆర్ పి ఎస్ -2017 వేతన



వివరాలను తక్షణమే ఈపీఎఫ్ఓ ఆఫీసుకు పంపించాలని మంచిర్యాల ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఉద్యోగంలో ఉంటేనే చాలీ చాలని జీతంతో తమ కుటుంబాలను సాదుకున్నామని, పదవి విరమణ తర్వాత మాకు రావాల్సిన అన్ని రకాల బకాయిలను చెల్లించకపోవడం వల్ల తాము, తమ కుటుంబాల ఆర్థిక ఇబ్బందులతో పస్తులు ఉంటున్నామన్నారు. ఇతరులు ఎవరు కూడా తమకు అప్పులు ఇచ్చే పరిస్థితి కూడా లేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సార కనికరించి తమ కుటుంబాలు తమ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు . రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి కోసం ప్రభుత్వం కూడా కష్టపడుతున్నదని, అయినా తమ విన్నపాన్ని మన్నించి ఈనెల 20 లోపు తమ సమస్యలన్ని పరిష్కరించి తమకు రావలాసిన బకాయిలను వెంటనే చెల్లించేలాగా సంబంధిత అధికారులకు మంత్రికి ఆదేశాలు ఇవ్వాల్సిందిగా ముఖ్య మంత్రికి విజ్ఞప్తి చేశారు .ఈ నెల 20 లోగా తమ సమస్యలను పరిష్కరించాలని లేకుంటే ఈ నెల 21 న బకాయిల కోసం బస్ భవన్ ముందు బైఠాయింపు తప్పదని విశ్రాంత ఉద్యోగులు ప్రభుత్వానికి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు ఎండి సబిర్ పాషా, వి మధుసూదన్, ప్రకాష్, యాదగిరి, అన్నం రమేష్, జి ఎస్ నారాయణ, కేఎస్ నారాయణ, జి ఆర్ లింగయ్య, అజగర్ పాషా, వెంకటేశ్వర్లు, ప్రశాంత్, ప్రకాష్, పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు

### కార్పొరేషన్ 60 డివిజన్లకు రిజర్వేషన్లు

### మహిళలకు అధిక ప్రాధాన్యత

**మంచిర్యాలరూరల్ జనవరి17(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలు,కార్పొరేషన్ల ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసింది.ఈమేరకు మున్సిపల్ పరిపాలన శాఖ కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారి టి.కె. శ్రీదేవి ఐఏఎస్ అధికారికంగా రిజర్వేషన్ల జాబితాను విడుదల చేశారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించి మొత్తం 60 డివిజన్లకు రిజర్వేషన్లు ప్రకటించారు. ఇందులో
30 డివిజన్లు జనరల్ కేటగిరీకి,
20 డివిజన్లు బీసీలకు, 9 డివిజన్లు ఎస్సీలకు,
1 డివిజన్ ఎస్టీలకు కేటాయించారు.
మహిళలకు అధికంగా రిజర్వేషన్లు ఈ ఎన్నికల్లో మహిళలకు గణనీయ మైన ప్రాధాన్యం దక్కింది.జనరల్ కేటగిరీలో 1,3,24,25, 27,35,38,40,41,42,43,48,51,52,54,58 డివిజన్లను మహిళలకు కేటాయించారు. జనరల్ ఓపెన్ కేటగిరీలో 7,10,16,20,21,26,28, 29,31,34,37,47,49,59 డివిజన్లు ఉన్నాయి.
బీసీ మహిళలకు 18,22,36,39,45,46,50,53, 55,60 డివిజన్లు కేటాయించగా, బీసీ జనరల్ కేటగిరీకి 12,14,15,17,23,32,33, 34,56,57 డివిజన్లు కేటాయించారు. ఎస్సీ మహిళలకు 2,5,6,9 డివిజన్లు, ఎస్సీ జనరల్‌కు 4, 8,11,13,30 డివిజన్లు కేటాయించగా, 19వ డివిజన్‌ను ఎస్టీ కేటగిరీకి కేటాయించారు.

### ప్రజాస్వామ్యంలో మహిళల పాత్రకు ఊతం

కార్పొరేషన్ ఎన్నికల్లో మహిళలకు అధిక సంఖ్యలో రిజర్వేషన్లు కేటాయించడం ద్వారా స్థానిక పాలనలో మహిళల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలన్న ప్రభుత్వ ఉద్దేశం స్పష్టంగా కనిపిస్తోంది. ఈరిజర్వేషన్లతో రాజకీయంగా కొత్త నాయకత్వం వెలుగులోకి వచ్చే అవకాశాలు పెరిగాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రిజర్వేషన్ల ప్రకటనతో మంచిర్యాల కార్పొరేషన్ ఎన్నికల వాతావరణం వేడెక్కింది.త్వరలోనే అభ్యర్థుల ఎంపిక,రాజకీయ చర్చలు మరింత ఊపందుకోనున్నాయి.






## గ్రామాభివృద్ధికి కృషి చేయాలి: సర్పంచ్ రాజేందర్‌కు అజ్మీరా శ్యామ్ నాయక్ సూచన

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 17 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ గారిని కాగజ్‌నగర్ మండలం బట్పల్లి గ్రామ సర్పంచ్ జాదవ్ రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం సోమవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అజ్మీరా శ్యామ్ నాయక్ గారి క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల సర్పంచ్‌గా ఎన్నికైన జాదవ్ రాజేందర్‌ను అజ్మీరా శ్యామ్ నాయక్ స్వీట్ తినిపించి అభినందనలు తెలిపారు. గ్రామ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లి మంచి పేరు ప్రతిష్ఠలు సంపాదించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లాలో మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ల ఖరారు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, 17, జనవరి ( ప్రజా జ్యోతి ):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మంచిర్యాల జిల్లాలోని మున్సిపల్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి శనివారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లాలోని మున్సిపల్ వార్డుల వారీగా రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లు, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో 34 వార్డులు, చెన్నూర్ మున్సిపల్ పరిధిలో 18 వార్డులు, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 22 వార్డులు, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో 15 వార్డులకు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, జనరల్ మహిళ, జనరల్ స్థానాలకు రిజర్వేషన్లు కేటాయించడం జరిగిందని, రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరిగిందన్నారు. వార్డులకు రిజర్వేషన్ల ప్రక్రియ కు సంబంధించిన పూర్తీ గెజిట్ ను శనివారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ విడుదల చేశారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు మంచిర్యాల జిల్లా మందమర్రిలో సిఐటియు రాష్ట్ర 17వ మహాసభ



**మంచిర్యాల, 17, జనవరి ( ప్రజా జ్యోతి ):** కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు రాష్ట్ర 17వ మహాసభలను నేడు మంచిర్యాల జిల్లాలోని మందమర్రి లో పెద్ద ఎత్తున జరుపుకోబోతున్నది. ఈ సందర్భంగా మహాసభలకు సంబంధించిన గోడ పోస్టర్లను కూడా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు, ఇతర నాయకులు ఆవిష్కరించారు. ఈ సభలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై, అదేవిధంగా సింగరేణి కాలరీస్ భవిష్యత్తుపై, సింగరేణి కార్మికుల సమస్యలపై సుదీర్ఘంగా పలు విషయాలపై చర్చించి తీర్మానాలను చేయనున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింహారావు " ప్రజా జ్యోతి" తో శనివారం తెలిపారు. పలు విషయాలపై వివరించారు . సింగరేణి సమస్యలను పరిష్కరించడంలో సింగరేణిలో ఉన్న గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు విఫలమయ్యాయని ఆయన ఆరోపించారు. సింగరేణికి నూతన గనులు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు . ఎందుకంటే సింగరేణిలో గనుల సంఖ్య తగ్గిపోతున్నదని తద్వారా సింగరేణి కార్మికుల సంఖ్య కూడా తగ్గుతున్నదని దాంతో సింగరేణి మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఈ తరుణంలో కొత్త బొగ్గులు తప్పనిసరిగా రావాల్సిన అవసరం ఉందన్నారు . సింగరేణిలో ప్రైవేట్ కార్మికులతో కాకుండా పర్మనెంట్ కార్మికులతో పనులు చేయించినట్లయితే సింగరేణికి భవిష్యత్తు ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. సింగరేణిలో తమ సీఐటీయూ యూనియన్ తరపున కార్మికుల కోసం ఎన్నో సమస్యలను పరిష్కరించామని పలు వేతన ఒప్పందాల సమయాల్లో పలు ఇంక్రిమెంట్లను ఇప్పించామని, వేతనాలు, బేసిక్ లు పెరగడానికి జాతీయ యూనియన్ గా కృషి చేశామని అన్నారు . సింగరేణి పరంగా కార్మికుల కోసం పోరాడుతున్నామని, కార్మికుల మారు పేరుల సమస్య, సొంత ఇంటి పథకం, పెర్క్స్ పై ఐటి నీ మినహాయించాలని పోరాడుతున్నామన్నారు. సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో తమను గెలిపించకపోయిన తమ బాధ్యతగా సింగరేణి కార్మికుల సమస్యల కోసం పోరాడుతూనే ఉంటామని ఎన్నికల అనేవి ఒక ప్రక్రియ అని అన్నారు. 2023 లో జరిగిన ఎన్నికల గుర్తింపు పదవీకాలం ముగిసిందని, సింగరేణిలో త్వరగా ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి కి గనులను ఇవ్వకుండా వేలం పాట ద్వారానే అంటే కుదరదని, చాలామంది ప్రైవేట్ కాంట్రాక్టర్లు సింగరేణి గనులను వేలం పాటకు రావడం లేనందున ఆ గనులను సింగరేణికే కేటాయించినట్లయితే గనుల సంఖ్య పెరుగుతుంది, ఉద్యోగస్తుల సంఖ్య కూడా పెరుగుతుందని, సింగరేణికి భవిష్యత్తు ఉంటుందని ఆయన సూచించారు. వివిధ కారణాలతో పదవి విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులకు తప్పనిసరిగా నెల వారి పెన్షన్ ను పెంచవలసిన అవసరం ఉందని తాము మొదటి నుంచి చెబుతున్నామని, 10 వేల నుంచి 15 వేలకు పెంచేలా పార్లమెంట్ లో చట్టం చేయాలని, కేవలం 1000 రూపాయలకు పెంచారని దీని వల్ల ఫలితం లేదని, బొగ్గు గని కార్మికుల పెన్షన్ పెంచే విషయమై పార్లమెంట్లో ఒక తీర్మానం చేసి చట్టం తీసుకురావాలని బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి కోరారు. అదేవిధంగా సింగరేణి గనులు తగ్గుతు న్నాయని అదేవిధంగా కార్మికుల సంఖ్య తగ్గుతుందన్న సాకుతో సింగరేణిలో మెడికల్ ఇన్వాల్యుడిషన్ అనగా, మెడికల్ అన్ఫిట్ అనగా, వారసులకు ఉద్యోగాలు కల్పించే మెడికల్ బోర్డు అంశాన్ని పక్కకు పెట్టడం సరికాదని తప్పనిసరిగా మెడికల్ బోర్డు ను నిర్వహించి సింగరేణి కార్మికుల వారసులకు ఉద్యోగాలు వచ్చేలాగా చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని, అదేవిధంగా ప్రభుత్వాన్ని అయన డిమాండ్ చేశారు. సింగరేణి నిధులను గత ప్రభుత్వం లాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇతర ప్రాంతాలకు, ఇతర కార్యక్రమాలకు వాడుకోవడం సరికాదని కోల్ బెల్ట్ ప్రాంతంలోనే ఆ నిధులను ఖర్చు చేసి అభివృద్ధి పనులను చేపట్టాలని, నూతన గనులను ఏర్పాటు చేయాలని , సింగరేణికి రావాల్సిన వేల కోట్ల రూపాయలను సింగరేణి చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# "అరైవ్ అలైవ్ " కార్యక్రమంలో రోడ్డు భద్రతపై విద్యార్థుల్లో అవగాహన

- రామగుండం పోలీసుల విస్తృత చర్యలు
- పాఠశాలలు, కళాశాలల్లో రోడ్డు భద్రతపై వ్యాసరచన పోటీలు
- ట్రాఫిక్ నియమాలపై విద్యార్థుల్లో చైతన్యం కల్పించిన రామగుండం కమీషనరేట్ పోలీసులు

**మంచిర్యాల, 17, జనవరి ( ప్రజా జ్యోతి ):** ఝతెలంగాణ రాష్ట్ర గౌరవ డీజీపీ ఆదేశాల మేరకు, తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అరైవ్ అలైమ (సురక్షిత ప్రయాణం -- క్షేమంగా గమ్యానికి) అవగాహన కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల వ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలను శనివారం నిర్వహించినట్లు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ ఒక ప్రకటన లో తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఆదేశాల మేరకు, అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థల్లో విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పిస్తూ వ్యాసరచన, ముగ్గుల, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పట్ల బాధ్యతాయుతమైన దృక్పథం ఏర్పడేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ మాట్లాడుతూ, దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం మానవ తప్పిదాల వల్లనే సంభవిస్తున్నాయని, చిన్న వయసు నుంచే రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరం. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని, విద్యార్థులు ఈ అవగాహనను తమ కుటుంబ సభ్యులు, సమాజంలోనూ పంచుకోవాలని తెలిపారు. అదేవిధంగా, భవిష్యత్ పౌరులైన విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ, సురక్షిత ప్రయాణానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమం లక్ష్యం ఒక్కటే అని, ప్రతి వ్యక్తి క్షేమంగా గమ్యానికి చేరుకోవడమని సిపి స్పష్టం చేశారు.






# పేదలకు వరం కళ్యాణ లక్ష్మి పథకం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి

**తిర్యాణి జనవరి 17 (ప్రజా జ్యోతి) :** కళ్యాణ లక్ష్మి పథకంపేదలకు వరంగా మారిందని ఆసిఫాబాద్ ఏమ్మెల్యే కోవా లక్ష్మి అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయం లో లబ్ధిదారులకు మంజూరైన 60 కళ్యాణ లక్ష్మి చెక్కులు సుమారు 60 లక్షల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్ప ఆలోచనని కల్యాణ లక్ష్మి పథకం అని పేర్కొన్నారు. ఎంతోమంది పేద ఆడబిడ్డలకు తల్లిదండ్రులకు భరోసా నిస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వంలో కళ్యాణ లక్ష్మి పథకానికి బడ్జెట్ లేకుండా పోయిందని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో వేముల మల్లేష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమండ్ల జగదీష్, మాజీ ఎంపీపీ శ్రీదేవి మాజీ జెడ్పిటిసిలు ఆత్రం చంద్రశేఖర్, కమల మాజీ పిఎసిఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్ వైస్ చైర్మన్ టెంట్ శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# లక్కీ లాటరీ ద్వారా ఆసిఫాబాద్ మున్సిపాలిటీ వార్డు రిజర్వేషన్ల ఖరారు

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 17 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డు రిజర్వేషన్లను జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఆధ్వర్యంలో లక్కీ లాటరీ పద్ధతిలో ఖరారు చేశారు. ఈ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పూర్తిగా పారదర్శకంగా నిర్వహించారు. లక్కీ లాటరీ విధానం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కేటగిరీలకు సంబంధించిన వార్డు రిజర్వేషన్లను ఖరారు చేయడంతో పాటు, మహిళలకు కేటాయించిన వార్డుల వివరాలను కూడా ప్రకటించారు. నిబంధనల ప్రకారం, న్యాయసమ్మతంగా రిజర్వేషన్ల ప్రక్రియ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. రిజర్వేషన్ల ఖరారుతో మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియకు కీలక ముందడుగు పడినట్లు అధికారులు పేర్కొన్నారు.



# "నా భారత్ - నా ఓటు

**నస్పూర్ జనవరి 17, ప్రజా జ్యోతి :** ఈ నెల 25వ తేదీన 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో ఓటరు దినోత్సవ వేడుకలను అన్ని శాఖల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవంలో "నా భారత్ - నా ఓటు" అనే నినాదంతో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వివిధ రకాల కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. ఓటరు దినోత్సవ సంబంధిత పోస్టర్లు, బ్యానర్లు, ప్రసార మాధ్యమాలు, ప్రచార కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికలలో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఓటరు దినోత్సవ నినాదాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్లను ఓటు వేసేలా ప్రోత్సహిస్తూ వారిని స్ఫూర్తిదాయకంగా చూపించడం జరుగుతుందని, బ్యాంకులు,



పోస్టాఫీసులు, రైల్వే, పంచాయతీరాజ్ ఇతరత్రా శాఖల సమన్వయంతో, కార్పొరేట్ సంస్థలు, సొసైటీల ఆధ్వర్యంలో వ్యాసరచన, ఉపన్యాసం, వెబినార్, సెమినార్ల ద్వారా ప్రజలందరికీ తెలిసేలా ఓటు ఆవశ్యకతను వివరించడం జరుగుతుందని తెలిపారు. నూతనంగా నమోదు కాబడిన ఓటర్లను గుర్తించి వారికి ఓటరు గుర్తింపు కార్డులను అందించడం జరుగుతుందని, ప్రాంతీయ భాషలో ఈ.వి.ఎం., వి.వి. ప్యాట్, పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు, హెల్ప్ లైన్ యాప్, ఓటు విలువ తదితర అంశాలపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో వీడియోలు రూపొందించి ప్రదర్శించడం జరుగుతుందని, దినపత్రికలు, ఛానళ్ళు, హోర్డింగుల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, ఓటరు ప్రతిజ్ఞ వాట్సాప్ గ్రూపుల ద్వారా అందరికీ చేరే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్న జాతీయ ఓటరు దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు అందరు కలిసి రావాలని అన్నారు.

# మంచిర్యాల జిల్లాలో 4 మున్సిపల్ , మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ ల వివరాలు

### గెజిట్ విడుదలచేసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, 17, జనవరి ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్రము లో త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికలకు గాను జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లు, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో 34 వార్డులు, చెన్నూర్ మున్సిపల్ పరిధిలో 18 వార్డులు, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 22 వార్డులు, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో 15 వార్డులకు రిజర్వేషన్ల ప్రక్రియ కు సంబంధించిన పూర్తి గెజిట్ ను శనివారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ విడుదల చేశారు . వివరాలు ఇలా ఉన్నాయి.



**మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 60 డివిజన్లలో..**

మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 19 డివిజన్ ను ఎస్టి మహిళకు కేటాయించారు. ఇక 2,5,6,9 డివిజన్లను మహిళలకు, అలాగే 4,8,11,13,30 కలిపి మొత్తం 9 డివిజన్లను ఎస్సీ లకు రిజర్వేషన్ చేశారు. అదేవిధంగా 18, 22,36,39,45,46,50,53,55,60 డివిజన్లను బీసీ మహిళలకు, 12,14,15,17,23,32,33,44,56,57 మొత్తం 20 డివిజన్లను జనరల్ గా చేశారు. ఇక 16 డివిజన్లను మై జనరల్ మహిళలకు కేటాయించారు అవి 1,3,24,25,27,35,38,40,41,42,43,48,51,52,54,58 కలిపి మొత్తం 16 డివిజన్లు. ఇక అన్ రిజర్వుడిగా 14 డివిజన్లను జనరల్ గా కేటాయించారు. అవి 7,10,16,20,21,26,28,29,31,34,37,47,49,59డివిజన్లు ఉన్నాయి. అదేవిధంగా బెల్లంపల్లి మున్సిపాలిటీ 34 వార్డులలో . మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో గల 34 వార్డులకు 12 వ వార్డు ఎస్టి మహిళకు కేటాయించారు. ఇక 1,4,22,23,24 వార్డులను మహిళలకు, అలాగే 2,9,14,26,27 కలిపి మొత్తం 10 వార్డులను ను ఎస్సీ లకు రిజర్వేషన్ చేశారు. అదేవిధంగా 10, 18,30 వార్డులను బీసీ మహిళలకు, 13,16,17 మొత్తం 6 వార్డులను జనరల్ గా చేశారు. ఇక 9 వార్డులను జనరల్ మహిళలకు కేటాయించారు అవి 3,6,11,15,19,25,31,32,33. ఇక 8 వార్డులు అవి 5,7,8,20,21,28,29,34 జనరల్ గా ఉన్నాయి.

**చెన్నూరు మున్సిపాలిటీ 18 వార్డులలో ..**

మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలో గల 18 వార్డులలో వివరాల ప్రకారం .. 6 వ వార్డు ఎస్టి మహిళకు కేటాయించారు. ఇక 5 వార్డును మహిళలకు, అలాగే 7,13, కలిపి మొత్తం 3 వార్డులను ను ఎస్సీ లకు రిజర్వేషన్ చేశారు. అదేవిధంగా 9,15 వార్డులను బీసీ మహిళలకు, 1,3,18 మొత్తం 5 వార్డులను జనరల్ గా చేశారు. ఇక 6 వార్డులను జనరల్ మహిళలకు కేటాయించారు అవి 2,8,10 ,12,14,16. ఇక 3 వార్డులు అవి 4,11,17 వార్డ్ లు జనరల్ గా ఉన్నాయి.

**క్యాతన్ పల్లి మున్సిపాలిటీ 22 వార్డులలో**

మంచిర్యాల జిల్లాలోని క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో గల 22 వార్డులలో వివరాల ప్రకారం .. 8 వ వార్డు ఎస్టి మహిళకు కేటాయించారు. ఇక 3,17,21 వార్డులను మహిళలకు, అలాగే 4,6,14,16 కలిపి మొత్తం 7 వార్డులను ను ఎస్సీ లకు రిజర్వేషన్ చేశారు. అదేవిధంగా 22 వార్డును బీసీ మహిళకు, 7,20 మొత్తం 3 వార్డులను జనరల్ గా చేశారు. ఇక 7 వార్డులను జనరల్ మహిళలకు కేటాయించారు అవి 2,5,12,13,15,18,19. ఇక 4 వార్డులు అవి 1,9,10,11 వార్డ్ లు జనరల్ గా ఉన్నాయి.

మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలో గల 15 వార్డులలో వివరాల ప్రకారం .. 7 వ వార్డు ఎస్టి మహిళకు కేటాయించారు. ఇక 2 వార్డును మహిళలకు, అలాగే 5,13 కలిపి మొత్తం 3 వార్డులను ను ఎస్సీ లకు రిజర్వేషన్ చేశారు. అదేవిధంగా 15 వార్డును బీసీ మహిళకు, 1,11 మొత్తం 3 వార్డులను జనరల్ గా చేశారు. ఇక 5 వార్డులను జనరల్ మహిళలకు కేటాయించారు అవి 4,6,8,10,12. ఇక 3 వార్డులు అనగా 3,9,14 వార్డ్ లు జనరల్ గా కేటాయిస్తూ గెజిట్ ను విడుదల చేశారు .

# గ్రామీణ యువత ప్రతిభ వెలికితీయడమే సీఎం కప్ లక్ష్యం

**కేరమేరి జనవరి 17 ప్రజా జ్యోతి:** కెరమెరి మండల కేంద్రంలో శనివారం స్పోర్ట్స్ అథారిటీ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో సీఎం కప్ క్రీడ జ్యోతి వెలిగింపు ర్యాలీ ఘనంగా నిర్వహించారు. జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి బస్టాండ్ వరకు నిర్వహించిన ఈ ర్యాలీ ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీడీఓ సురేష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లోని యువ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయాలనే లక్ష్యంతో సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తోందని తెలిపారు. యువత క్రీడల వైపు ఆకర్షితులవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణానికి దోహదపడుతుందని అన్నారు. సీఎం కప్ పోటీల్లో మొత్తం 44 రకాల క్రీడలు, గేమ్స్‌కు సంబంధించిన పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీల ద్వారా గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్వో సంతోష్, ఎంఈవో ఆడే ప్రకాష్, ఏపీఎం ముక్తేశ్వర్, ఎస్సై మధుకర్, కెరమెరి సర్పంచ్ పెందోర్ ఆనందరావు తనయుడు శ్రీనివాస్, ఉపసర్పంచ్ శ్రీకాంత్, నాయకులు రాథోడ్ సాగర్, కారోబార్ వెంకన్న, జడ్పీ స్కూల్ హెచ్ఎం చంద్రశేఖర్, ఈసీ అక్క నాయక్, సూపరింటెండెంట్ ప్రసాద్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాజ్యోతి దినపత్రిక నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఏసిపి




**జైపూర్: జనవరి 17 (ప్రజా జ్యోతి):** జైపూర్ మండల కేంద్రంలో ప్రజాజ్యోతి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా తన కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాజ్యోతి దినపత్రిక నిర్వాహకులను అభినందించారు. ప్రజల సమస్యలను వెలికి తీసి నిజాయితీగా రాయడంలో పత్రికలు ఎంతో శ్రమిస్తున్నాయని తెలిపారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ప్రభుత్వానికి తెలియజేయడంలో పత్రికల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.ప్రజాజ్యోతి వంటి పత్రికలు ప్రభుత్వం మరియు ప్రజల మధ్య వారధిలా పనిచేస్తూ, ప్రజల గొంతుకగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రజల సమస్యలను సేకరించి ప్రభుత్వానికి తెలియజేయడం ద్వారా పరిష్కార దిశగా ముందుకు తీసుకెళ్లడంలో మీడియా కీలక బాధ్యత వహిస్తోందని స్పష్టం చేశారు.

# ఈ నెల 19న కాగజ్‌నగర్‌లో మంత్రి జూపల్లి పర్యటన

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 17 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణ కేంద్రంలో ఈ నెల 19న ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను ఎంఎల్సీ దండే విఠల్ పరిశీలించారు. మంత్రి పర్యటన సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ముఖ్యంగా భద్రతాపరమైన అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖకు సూచించారు. మంత్రి పర్యటనను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంఎల్సీ దండే విఠల్ తెలిపారు.

## గ్రామీణ మారుమూల ప్రాంతా ల యువ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయాలనే లక్ష్యంతో

**ప్రభుత్వం సీఎం కప్ ద్వారా ఈనెల 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు వివిధ రకాల క్రీడల పోటీలు నిర్వహణ కొరకు**

**విద్యార్థులు,అధికారులు, సర్పంచ్ నాగమణి,ఉప సర్పంచ్ ప్రశాంత్ లతో కలిసి ర్యాలీ నిర్వహించిన ఎంపీడీఓ సత్యనారాయణ**



జనవరి 17,సిర్పూర్ (టి)నియో జకవర్గస్థాయి ప్రజాజ్యోతి ప్రతినిధి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ అథారిటీ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 28 తేదీ నుండి 31 తేదీ వరకు మండల స్థాయిలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడ పోటీల జ్యోతి వెలిగించి ఉన్నత పాఠశాల విద్యార్థులు, మండల అధికారులు, ఎంపీఓ వినోద్, ఎస్ఐ సిహెచ్ సురేష్, సర్పంచ్ ఒడ్డేటి నాగమణి,ఉప సర్పంచ్ దుర్గం ప్రశాంత్, ఇన్చార్జి ఎంఈఓ పిడి రామ్మోహన్, ఉపాధ్యాయులతో లతో కలిసి పాఠశాల నుండి బస్టాండ్ మీదుగా తహసిల్దార్ కార్యాలయం వరకు సీఎం క్రీడా కప్ ర్యాలీ నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిం చి హాజరై బాధ్యతతో పాల్గొన్న ఎంపీడీఓ,పి.సత్యనారాయణ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లోని యువ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయాలనే లక్ష్యం తో సీఎం కప్ క్రీడలను నిర్వహి స్తోందని తెలిపారు.యువత క్రీడల వైపు ఆకర్షితులవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణానికి దోహదపడుతుందని అన్నారు.సీఎం కప్ పోటీల్లో మొత్తం 44 రకాల క్రీడలు, గేమ్స్‌కు సంబంధించిన పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీల ద్వారా గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.

## గ్రామపంచాయతీ పై ఎంపీవో ఆకస్మిక తనిఖీ



జైపూర్: జనవరి 17 (ప్రజా జ్యోతి): జైపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామపంచాయతీని శనివారం మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయ నిర్వహణ, పారిశుద్ధ పనులు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై సమగ్రంగా పర్యవేక్షించారు.పంచాయతీ కార్యదర్శి క్రమం తప్పకుండా ఉదయం 9 గంటల లోపల గ్రామపంచాయతీ కార్యాలయానికి హాజరుకావాలని, గ్రామంలో పారిశుద్ధ పనులను మరింత మెరుగుపరచాలని సూచించారు.ఇంటి పన్నుల వసూలు ఇదే నెల 31వ తేదీ లోపు 100 శాతం పూర్తి చేయాలని, సంబంధిత రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించారు.రానున్న ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుని సిద్ధంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా గ్రామంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, లబ్ధిదారులకు ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసి అందజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ కాంక్ష , పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్,గ్రామ సర్పంచ్ తుంగపిండి తిరుపతి , ఉపసర్పంచ్ వేముల విమల మోహన్ గౌడ్, గ్రామపంచాయతీ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

## మంత్రి పర్యటన ముందు సన్నాహక సమావేశంలో నాయకులను శాలువాతో సన్మానం



ఆసిఫాబాద్ టౌన్ జనవరి 17 ప్రజా జ్యోతి: ఈ నెల 19న ఆసిఫాబాద్ జిల్లాలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన నేపథ్యంలో శనివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో మంత్రి పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలు, జన సమీకరణతో పాటు రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అనుసరించాల్సిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్, మాజీ డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్, ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగతో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు హాజరయ్యారు. మంత్రి పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లాలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు, సర్పంచులు, ఉపసర్పంచులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, ఎమ్మెల్సీ దండే విఠల్, మాజీ డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వ ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## సెవెన్ హిల్స్ పాఠశాల స్వర్ణోత్సవ వేడుకలు

జైపూర్ జనవరి 17 ప్రజా జ్యోతి: మంచిర్యాల పట్టణంలో విద్యారంగానికి విశేష సేవలు అందిస్తూ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సెవెన్ హిల్స్ పాఠశాల స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎస్సీ కమిషన్ జాతీయ సభ్యులు రామచందర్ హాజరై కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా పెగడపల్లి గ్రామ సర్పంచ్ రామగిరి రామన్న, రామచందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యారంగంలో సెవెన్ హిల్స్ పాఠశాల అర్ధశతాబ్ద కాలంగా అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని రామగిరి రామన్న ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు మద్దెల భవాని పాల్గొని మాట్లాడారు, విద్యే సమాజ పురోగతికి పునాది అని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువులో రాణించాలని సూచించారు, పేద వెనుకబడిన వర్గాల విద్యార్థులకు విద్యా అవకాశాలు కల్పిస్తున్న ఇటువంటి పాఠశాలలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు.



## దేశ సేవకు ముందడుగు – గ్రామ యువతకు స్ఫూర్తి

**పౌనూరు గ్రామ బిడ్డకు కేంద్ర కొలువు,**

**ఘనంగా సన్మానించిన గ్రామస్తులు**



జైపూర్,జనవరి 17 ( ప్రజా జ్యోతి ): గ్రామ యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ, కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఎస్ఎస్సి జీడీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఐటీబీపీ (ఇండో – టిబెటన్ బార్డర్ పోలీస్) విభాగంలో కానిస్టేబుల్‌గా ఎంపికైన గోదారి శివమణిని పౌనూర్ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. శనివారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో, పౌనూర్ గ్రామ ఉపసర్పంచ్ మంథని బాలకృష్ణ చేతుల మీదుగా శివమణికి శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మాట్లాడుతూ.. "సాధారణ కుటుంబం నుంచి వచ్చిన శివమణి, కఠిన శ్రమతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించడం మన గ్రామ గర్వకారణం. సరిహద్దుల్లో దేశానికి సేవ చేసే అవకాశం రావడం అభినందనీయం. శివమణి విజయం గ్రామంలోని మిగతా నిరుద్యోగ యువతకు ఒక గొప్ప ప్రేరణ," అని కొనియాడారు.తమ కుమారుడు దేశ సేవకు ఎంపికవ్వడం పట్ల శివమణి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సారయ్య , ఆర్మీ సోల్జర్ శ్రావణ్ గౌడ్,రాకేష్, ప్రముఖులు, గ్రామ యువత, గ్రామస్తులు పాల్గొని శివమణికి అభినందనలు తెలియజేశారు.

# పారదర్శకంగా మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**కొమరం భీం జిల్లా ప్రతినిధి జనవరి 17 ప్రజా జ్యోతి:** త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కొమరం భీమ్ జిల్లాలోని మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో మున్సిపల్ అధికారులతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపల్ వార్డుల వారీగా రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు సందర్భంగా కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలో 20 వార్డులు, కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలో 30 వార్డులకు డెడికేషన్ కమిషన్ కేటాయింపు ప్రకారం రిజర్వేషన్ ప్రక్రియ నిర్వహించడం జరిగిందని తెలిపారు. మహిళలకు కేటాయించిన వార్డులను లాటరీ పద్ధతిలో రిజర్వేషన్ కేటాయించడం జరిగిందని, షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, జనరల్ మహిళలకు 50 శాతం సీట్లను మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరిగిందని తెలిపారు కార్యక్రమంలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్లు గజానన్, రాజేందర్, పట్టణ ప్రణాళిక అధికారి యశ్వంత్, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# సైబర్ మోసాలకు జాగ్రత్త: ప్రజలకు జిల్లా ఎస్పీ సూచనల



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 17 ప్రజా జ్యోతి:** జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ ప్రజలకు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఆన్‌లైన్ ఆఫర్లు, డిస్కౌంట్ లింక్స్, ఔష్ట్ఫ్రాూజూజూ ద్వారా వచ్చే నకిలీ ాాఖ ఫైల్స్ ఓపెన్ చేయడం మోసగాళ్లకు అవకాశం కల్పిస్తుందని చెప్పారు. వీటిని ఓపెన్ చేసిన వెంటనే ఫోన్ హ్యాక్ అవ్వడం, వ్యక్తిగత డేటా, ఫోటోలు, కాంటాక్ట్స్ దొంగిలించడం, బ్యాంక్ అకౌంట్స్ నుంచి డబ్బులు చోరీ కావడం జరగవచ్చని వారు తెలిపారు.

**జిల్లా ఎస్పీ సూచనలు:**

1 సోషల్ మీడియాలో వచ్చిన ఆఫర్/డిస్కౌంట్ లింక్స్ ఎప్పటికీ ఓపెన్ చేయకూడదు.

2 లింక్స్ లేదా ఫైల్స్ ఇతరులకు ఫార్వర్డ్ చేయకూడదు.

3 ఔష్ట్ఫ్రాూజూజూలో వచ్చే ఏవైనా ాాఖ ఫైల్స్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయకూడదు.

4 మోసపూరిత లింక్స్ లేదా ాాఖ ఫైల్స్ గమనించినవారు వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్కు కాల్ చేయాలి ల ు ద ా ఒఒఒ.ఎఎవతీఒతీఅఎవ.స్త్రశీజ.అఅ లో ఫిర్యాదు చేయాలి అని జిల్లా ఎస్పీ తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండి, సైబర్ మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# జూబ్లీహిల్స్ ఇంచార్జ్ మైల సురేఖ ఆధ్వర్యంలో టీఆర్ఎస్ డి పార్టీ భారీ చేరికలు

**ముఖ్య అతిథిగా పాల్గొని కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్**



**జనవరి17, సిర్పూర్ (టి)నియో జకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎస్సార్ నగర్ లో తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ లో భారీ చేరికల కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ..జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని యువకులు మహిళలు పెద్ద ఎత్తున పార్టీలోకి సంతోషంతో ఉత్సాహంగా వచ్చి చేరడం చాలా ఆనందకరమని అన్నారు.జూబ్లీహిల్స్ నియోజక వర్గం ఇన్చార్జి శ్రీమతి మైల సురేఖ ఆధ్వర్యంలో ఈరోజు పార్టీలో చేరికలు జరిగాయని అన్నారు. తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ లో వారి భవిష్యత్తు విజయానికి నాందిగా పేర్కొన వచ్చని అన్నారు. రేపు భవిష్యత్తులో జూబ్లీహిల్స్ నియో జకవర్గం నుండి మైల. సురేఖ పోటీ చేసి విజయాన్ని సాధించా లంటే చేరికల కార్యక్రమంతో పాటు పార్టీని జూబ్లీహిల్స్ లో నలుమూలలకు తీసుకుపో వాల్సిందిగా తెలియజేశారు. టీఆర్ఎస్ (డి) పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారా యణ నాయకత్వంలో పార్టీ ప్రభంజనం సృష్టించబోతుంది. తెలిపారు. రాబోయే భవిష్యత్తులో టిఆర్ఎస్ (డి)ప్రభంజనంలో అన్ని రాజకీయ పార్టీలు కొట్టుకుపోతా యని అన్నారు.పార్టీలో కష్టపడి నిజాయితీగా పని చేయాలని అన్నారు.మీ భవిష్యత్తును అధిష్టానం తప్పనిసరిగా చూసుకుంటుందనీ అన్నారు పార్టీలో కష్టపడే వారికి సముచిత స్థానం ఉంటుందనీ. పార్టీలో కష్టపడేవారు ఎల్లప్పుడూ మా గుండెల్లో ఉంటారని అన్నారు. రాజకీయం అంటే రణరంగం. రణరంగంలో ముందుకు పోవ డమే తప్ప వెనకడుగు వేయడం ఉండదని అన్నారు.అందుకే టిఆర్ఎస్(డి)పార్టీని అన్ని విధాల ముందుకు తీసుకుపోవడానికి శాయశక్తుల ప్రయత్నం చేస్తున్నా మని అన్నారు.టిఆర్ఎస్ ( డి ) లో పార్టీ నిర్మాణం వైపు అడుగులు వేసి పార్టీ నిర్మాణాన్ని వేగవంతం చేయలని అన్నారు.ఈ కార్యక్ర మంలో పార్టీలో చేరిన మోసిద్దీన్, రఫీయా. కుంచల రాహుల్, రాజేష్, వడ్డే గౌరేష్, బొడ్డు గణేష్, హల రామక్రిష్ణ, చెందు,జవీద్, ముష్తార్, సాదియా లతో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



# బెజ్జూర్ నుండి చెప్రాల కు మహాపాదయాత్ర ..

**కొమురం భీం జనవరి 17(ప్రజాజ్యోతి):** మండలంలోని ఎలుక పెల్లి బి అభయ ఆంజనేయ ఆలయం నుండి మహా పాదయాత్ర శనివారం ప్రారంభమైంది.సిద్దాపూర్ సర్పంచ్ సేండే పద్మ పాదయాత్రను ప్రారంభించారు .ఎలకపల్లి బి ఆలయం నుండి ప్రారంభమై బెజ్జూరు రంగనాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పాదయాత్ర లో పాల్గొన్న పాదయాత్ర భక్తులకు అరటి పండ్లు స్థానిక సర్పంచి సరోజ తిరుపతి, వాటర్ బాటిళ్లు మాజీ ఎంపీటీసీ పర్వీన్ సుల్తానా జావిద్ అలీ పంపినీ చేశారు. రంగనాయక ఆలయంలో సామల వెంకటేశం సామల వెంకటేశం తేనీటి విందు ఏర్పాటు చేశారు. నాగులవాయి యూత్ ఆధ్వర్యంలో పాదయాత్ర యాత్ర భక్తులకు టిఫిన్ అందించారు. ఈ కార్యక్రమంలో బెజ్జూర్ రంగనాథ ఆలయ కమిటీ అధ్యక్షులు తంగడపల్లి మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచ కొండ శ్రీ వర్ధన్, ఎలుక పల్లి బి ఆలయ కమిటీ అధ్యక్షులు కోట్రంగి రామకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు కొండవీటి భాస్కర్ రాజు, , నాయకులు సామల తిరుపతి, సెండ శంకర్, దుర్గం తిరుపతి, అమీరుద్దీన్, జాకీర్, జావిద్ అలీ, రామడుగుల రమేష్, నీలేష్, నీ కాడి బాబురావు, కేశెట్టి శ్రీనివాస్, సూర్ల ఇస్తారీ, బెన్కి శ్యామ్ సుందర్, తదితరులు పాల్గొన్నారు. ఈ మహా పాదయాత్రకు బెజ్జూర్ ఏ ఎస్సై మోహన్ నాయక్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అగర్వాడ పంచాయతీ పరిధిలో పారిశుధ్య పనులను సర్పంచ్ సమీక్ష

**కెరమేరి జనవరి 17,ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలోని అగర్వాడ గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం సర్పంచ్ గ్రామంలోని వీధులు, డ్రైనేజీలు, చెత్త సేకరణ వంటి పారిశుధ్య కార్యకలాపాలను సమీక్షించారు. సర్పంచ్ వాడ్గురే రోజ మాట్లాడుతూ, "గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి పారిశు ధ్య పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలి. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా శుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. ఎక్కడా చెత్త పేరుకుపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని, సిబ్బంది పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని" ఆమె అన్నారు. అలాగే, గ్రామ అభివృద్ధిలో భాగంగా శుభ్రత కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని సర్పంచ్ తెలిపారు. సమగ్ర స్వచ్ఛత కోసం గ్రామ ప్రజల సహకారాన్ని కూడా అందుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.



# టిఆర్ఎస్ (డి)పార్టీకి టెలి ఫోన్ గుర్తును అధికారికంగా కేటాయించిన రాష్ట్ర ఎన్నికల కమిషన్

**రామగుండం కార్పొరేషన్ పరిధిలోని పెద్దపెల్లి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల్లో**

**తమ పార్టీ ద్వారా పోటీ చేసే అభ్యర్థులకు టెలిఫోన్ గుర్తుతో బిఫాం టికెట్లు అందిస్తాం**

**టిఆర్ఎస్ (డి) పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు**



**జనవరి 17 సిర్పూర్(టి)నియో జకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** తెలంగాణ రక్షణ సమితి డెమొ క్రటిక్ పార్టీకి రాష్ట్ర ఎన్నికల కమి షన్ టెలిఫోన్ గుర్తును అధికారి కంగా కేటాయించిందని టిఆర్ఎస్ (డి) పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షు లు బాసంపల్లి ఆనంద్ బాబు ఒకప్రకటనలో తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ.. ?రామగుండం కార్పొరేషన్ పరిధి లోని అన్ని డివిజన్ లతో పాటు, పెద్దపల్లి జిల్లావ్యాప్తంగా జరగ నున్న అన్ని స్థానిక సంస్థల ఎన్ని కల్లో ఎంపీటీసీ,జెడ్పిటిసి మున్సి పాలిటీ,కార్పొరేషన్ ఎన్నికల్లో తమ పార్టీకి చెందిన నాయకులు టెలిఫోన్ గుర్తుపై పోటీ చేయను న్నారని పేర్కొన్నారు.వారు ఇచ్చి న వివరణ ప్రకారం తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ సింబల్ టెలిఫోన్ గుర్తు తో ?పోటీ చేయు స్థానాలు ఎంపీటీసీ,జడ్పి టిసి,మున్సిపల్, కార్పొరేషన్ స్థానాల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లా లోని అన్ని ఎంపీటీసీ, జెడ్పిటిసి మున్సిపాల్ కార్పొరేషన్ స్థానాలో పార్టీనాయకులకు, కార్యకర్తలకు, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకొనే ఆశవహులకు టిఆర్ఎస్ (డి) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వాసంపల్లి ఆనంద్ బాబు పిలుపు నిచ్చారు.ఈ అవకాశాన్ని పెద్దపల్లి జిల్లాలోని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మరిన్ని వివరాల కోసం ఈ క్రింది ఫోన్ నెంబర్: 8978291745 సాంప్రదించాలని తెలంగాణ రక్షణ సమితి డెమోక్రటిక్ పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు వాసంపల్లి ఆనంద్ బాబు తెలిపారు.



## ఈనెల 19వ తేదీన కాగజ్నగర్ లో మంత్రి జూపల్లి పర్యటన నేపథ్యంలో నాయకులు అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలిస్తున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్

**జనవరి 17,సిర్పూర్(టి)నియో జకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ లో ఈనెల 19వ తేదీన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన నేపథ్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండేవిటల్ నాయకులు అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్సీ దండేవిటల్ మాట్లాడు తూ... ఈ నెల 19న ఆసిఫాబాద్ జిల్లాలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు రానున్నారని దానికోసం అధికారులు నాయకులతో కలిసి స్థలాన్ని పర్యవేక్షిస్తున్నామని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట బందోబస్తు చేయాలని పోలీసులను ఆదేశించారు. ఈ సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.జన సమీకరణతో పాటు రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అనుసరించాల్సిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.మంత్రి పర్యటనను విజయవంతం చేయడానికి కాం గ్రెస్ పార్టీ నాయకులు అభిమా నులు పెద్ద ఎత్తులో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోహెల్ అహ్మద్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఆసిఫాబాద్ కలెక్టర్ బదిలీ!నూతన కలెక్టర్ గా హరిత

**ఆసిఫాబాద్, జనవరి 17 (ప్రజాజ్యోతి):** తెలంగాణలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీ తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. కొమురంభీం ఆసిఫాబాద్ కలెక్టర్‌గా కే.హరిత, ఫిషరీస్ డైరెక్టర్‌గా కే.నిఖిల, విద్యాశాఖ స్పెషల్ సెక్రెటరీగా వెంకటేశ్, యాదాద్రి ఆలయ ఈవోగా భవానీ శంకర్‌లకు బాధ్యతలు అప్పగించారు. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న వెంకటేష్ ధోత్రేను విద్యాశాఖ స్పెషల్ సెక్రెటరీగా ప్రభుత్వం బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.దీంతో జిల్లా నూతన కలెక్టర్ గా హరిత నియమితులయ్యారు.జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించనున్నారు.

## పత్రికల ద్వారానే మంచి సమాచారం సమాజానికి చేరుతుంది

**మంచిర్యాల ప్రభుత్వ ఐ.టి.ఐ కన్వీనర్ /ప్రిన్సిపాల్ (ఎఫ్.ఏ సి ) వై .రమేష్**

౨ " ప్రజాజ్యోతి " పత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**మంచిర్యాల, 17, జనవరి ( ప్రజా జ్యోతి ):** పత్రికల ద్వారానే మంచి సమాచారం సమాజానికి చేరుతుందని మంచిర్యాల ప్రభుత్వ ఐ.టి.ఐ కన్వీనర్ /ప్రిన్సిపాల్ (ఎఫ్.ఏ సి ) వై .రమేష్ తెలిపారు . "ప్రజాజ్యోతి" వార్తాపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంచిర్యాల ప్రభుత్వ ఐ.టి.ఐ కార్యాలయం లో శనివారం ఘనంగా ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో పత్రిక ఆర్సి ఇంచార్జి రిపోర్టర్ రాళ్ల బండి రాజన్న తో పాటు ఐ.టి.ఐ సిబ్బంది పాల్గొన్నారు . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వై .రమేష్ మాట్లాడుతూ , " ప్రతి అక్షరం – ప్రజల కోసం " అంటూ " ప్రజా జ్యోతి " పత్రిక సమాజానికి ఉపయోగపడుతూ ముందుకు వెళ్ళడం శుభ పరిణామమని,వాస్తవాలు ప్రజలకు అందుతాయని అన్నారు . సమాజం లో పత్రికలకు విశిష్ట స్థానం ఉన్నదని అన్నారు . పత్రికలో వచ్చే విజ్ఞానికి సంబంధించిన పలు విషయాలు విద్యార్థులకు ఉపయోగపడతాయని అన్నారు . వార్తలను ప్రచురించే విషయంలో పత్రికలు నిష్పక్షపాతంగా ఉండాలని ప్రజలు కూడా ఆదరిస్తారని అన్నారు . ప్రజలను చైతన్యం చేయడంలో " ప్రజా జ్యోతి " పత్రిక ప్రముఖ పాత్ర ఈ పత్రిక ఇక ముందు కూడా ఉండాలని అన్నారు . ప్రజల పట్ల బాధ్యతగా ప్రచురించి సేవలందిస్తున్నదుకు ఆయన అభినందనలు తెలిపారు .

